Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

సంపుటి : 2 | సంచిక : 111 | ఆదివారం 23-02-2025 | పేజీలు : 12 | వెల: 5.00

## నేటి గ్రూప్-2 పరీక్షలు యధాతథం

### పబ్లిక్ సర్వీస్ కమిషన్ స్పష్టీకరణ

**అమరావతి,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 2 పరీక్షలు ఆదివారం 23వ తేదీ యథాతథంగా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఇటీవల ఈ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ఏపీపీఎస్సీ క్లారిటీ ఇచ్చింది. కమిషన్ తెలిపిన ప్రకారం, ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలను తీసుకోవడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని కమిషన్ సూచించింది. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షా కేంద్రాలు, సమయాలు, ఇతర వివరాలను అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో చూసుకోవాలని కమిషన్ తెలిపింది. ఏపీపీఎస్సీ తెలిపిన ప్రకారం ఎమ్మెల్సీ కోడ్ అమలులో ఉన్నందున, ఈ సమయంలో గ్రాడ్యుయేట్ అభ్యర్థులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమని కమిషన్ పేర్కొంది. ఈ కోడ్ ప్రకారం ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పరీక్షలు వాయిదా వేయడం వంటి చర్యలు తీసుకోవడం నిషిద్ధం. అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయడం సాధ్యం కాదని కమిషన్ స్పష్టం చేసింది. ఈ ప్రకటనపై గ్రూప్ 2 అభ్యర్థులు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఈ ఎగ్జామ్ కోసం ప్రిపేర్ అయిన అభ్యర్థులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తుండగా, సరిగా ప్రిపేర్ కానీ వారు మాత్రం నిరాశపడుతున్నారు. గ్రూప్ 2 పరీక్షలు ఏపీ వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో నిర్వహించబడనున్నాయి. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లలో సమాచారం ఆధారంగా -మిగతా 2లో



మహిళలకు నెలనెలా...2500 పథకం

సిఎం రేఖాగుప్తాకు మాజీసిఎం అతిషి లేఖ


**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** ఢిల్లీ ముఖ్య మంత్రి రేఖా గుప్తాకు మాజీ ముఖ్యమంత్రి, ఆప్ నేత అతిషి లేఖ రాశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇచ్చే పథకం గురించి చర్చించేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఫిబ్రవరి 23న ఆప్ శాసనసభా పక్షాన్ని కలవడానికి సమయం ఇవ్వాలని లేఖలో రేఖా గుప్తాను కోరారు. ఈనెల 20నే 2



కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

60కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి

**లక్నో, ఫిబ్రవరి 22 (ది క్రైం న్యూస్):** ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందుకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను 2



అమరావతి నిర్మాణ పనులకు

ముహూర్తం ఖరారు

- మార్చి 15నుంచి ప్రారంభం అవుతాయని వెల్లడి
- 30వేల మంది కార్మికులతో శరవేగంగా నిర్మాణ పనులు

**అమరావతి,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** రాజ ధాని అమరావతి పనుల ప్రారంభానికి ప్రభు త్వం ముహూర్తం నిర్ణయించింది. ఎప్పుడె ప్పుడు ప్రారంభమవుతాయా అని ఎదురుచూ స్తున్న వేళ కీలక సమాచారం వచ్చేసింది. మార్చి 15 నుంచి రాజధాని 2

## నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది

## కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తీసుకోవాలి

## విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి

## కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ



# కుల గణన

# రాహుల్ ఇచ్చిన అవకాశం

**హైదరాబాద్,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెల్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు -మిగతా 2లో

## మారని ఎయిర్ ఇండియాతీరు





- విరిగిన సీట్లో గంటన్నర ప్రయాణించా
- కేంద్రమంత్రి చౌహాన్ అసహనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా తీరుపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మండిపడ్డారు. టాటాల చేతికి వచ్చినా పనితీరులో మార్పు రాలేదని అన్నారు. ఇంత అధ్వానంగా ఉంటుందని ఊహించలేక పోతున్నానని అన్నారు. ఇటీవల భోపాల్ నుంచి దిల్లీకి ప్రయాణించిన సందర్భం లో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలు ప్రయాణికులను మోసం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత ఎయిర్‌లైన్స్ సేవలు మెరుగుపడతాయని అనుకున్నానని.. కానీ అది తన అపోహేనని అర్థమయ్యిందని మంత్రి అసహనం వ్యక్తంచేశారు. విమానం ఎక్కిన వెంటనే నేను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉండడంతో ఆశ్చర్యపోయాను. దీనిపై ఎయిర్‌లైన్స్ సిబ్బందిని ప్రశ్నించగా.. ఈ సమస్యను యాజమాన్యం ఆలస్యంగా గుర్తించిందని..ఈ సీటు టికెట్‌ను ప్రయాణికులకు విక్రయించకూడదని ఆదేశించిందని తెలిపారు. విమానంలో అదొక్కటే కాకుండా మరిన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని కేంద్రమంత్రి సోషల్ మీడియా -మిగతా 2లో

### శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద

## భారీ ప్రమాదం



- సొరంగ పనులు చేపడుతుండగా కూలిన పైకప్పు
- ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలు
- ఆస్పత్రికి తరలించి చికిత్స
- రేవంత్ దిగ్భ్రాంతి...హుటాహుటిన ఉత్తమ్ చేరిక

**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మూడుమీటర్ల మేర పైకప్పు కూలిపోయిన ఘటనలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. టన్నెల్ పనులు జరగుతున్న సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ప్రాజెక్టు పరిసరాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎడమవైపు సొరంగ పనులు జరుగుతుండగా, 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద ప్రమాదం చోటు చేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం -మిగతా 2లో

### ఉన్నతాధికారి ఇంట్లో ముగ్గురు

## మృత్యువాత


- హత్యా..ఆత్మహత్యా అన్న అనుమానాలు
- దర్యాప్తు చేపట్టిన పోలీసు విభాగం




**తిరువనంతపురం,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** కేంద్ర ప్రభుత్వంలో ఉన్నతహోదాలో ఉన్న ఓ అధికారి ఇంట్లో మరణాలు మిస్టరీగా మారాయి. ఆయనతో పాటు తల్లి, సోదరి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కేరళలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. మనీశ్ విజయ్ కొచ్చిలో సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆఫీసుకు నాలుగు రోజులు సెలవు లు పెట్టారు. అవి పూర్తయిన తర్వాత కూడా ఆయన తిరిగి విధుల్లోకి రాలేదు. దాంతో మనీశ్‌ను కలిసేందుకు స్నేహితులు ఎర్నాకు ళం జిల్లాలోని అతని క్వార్టర్స్‌కు వెళ్లి చూశా రు. కానీ అక్కడికి వెళ్లగానే దుర్వాసన రావ డంతో పోలీసులకు సమాచారం-మిగతా 2లో

## లిఫ్ట్‌లో ఇరుక్కుని చికిత్స పొందుతున్న బాలుడు మృతి


### కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు




**హైదరాబాద్,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** ప్రమాద వశాత్తు అపార్ట్‌మెంట్ లిఫ్టులో ఇరుక్కుపోయిన బాలుడు మృతి చెందాడు. శుక్రవారం అపార్ట్‌మెంట్ లిఫ్టుకి, గోడకి మధ్య ఇరుక్కుపోయి.. రెండున్నర గంటలపాటు నరకయాతన అనుభవించిన ఆరేళ్ల బాలుడిని బయటకు తీసి నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు కోల్పోయాడు. ఆగాపుర గోడేకిఖబర్ ప్రాంతానికి చెందిన అజయ్‌కుమార్ కుమారుడు అర్ణవ్(6).. శుక్రవారం మధ్యాహ్నం తాతతో కలిసి రెడ్‌హిల్స్ శాంతినగర్ పార్కు ఎదురుగా ఉన్న మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో నివసిస్తున్న మేనత్త వద్దకు వెళ్లాడు. తాత చేతిలో లగేజీ ఉండటంతో బాలుడు చొరవ తీసుకుని లిఫ్టు గ్రిల్స్ తెరిచి ముందుగా లోపలికి వెళ్లాడు. తాత లగేజీ పెట్టేలోపే లిఫ్టు ఒక్కసారిగా పైకి వెళు తుండటంతో భయంతో బయటికి వచ్చేందుకు -మిగతా 2లో

### కుంభమేళాలో

## నడ్డా పవిత్ర స్నానం



**ప్రయాగరాజ్, ఫిబ్రవరి 22(ది క్రైం న్యూస్):** ఉత్తరప్ర దేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్య క్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరు కుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. గంగ, యమున, -మిగతా 2లో

### ఒక్కరోజే 1.29కోట్ల మంది

## భక్తులు స్నానాలు

- ఇప్పటివరకు మొత్తం 60.2 కోట్లకు పైగా భక్తులు రాక
- శివరాత్రికి భారీగా ఏర్పాట్లు చేసిన యూపి ప్రభుత్వం



**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాకు దేశంతోపాటు ప్రపంచం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలోనే మరో అరుదైన రికార్డుకు చేరువైంది. శనివారం ఫిబ్రవరి 22న సాయంత్రం 6 గంటల వరకు 1.29 కోట్ల మంది భక్తులు స్నానాలు ఆచరించారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 60.2 కోట్లకు పైగా భక్తులు-మిగతా 2లో

### తెలంగాణ పరువు తీస్తున్న

## రేవంత్ రెడ్డి

- యాక్సిడెంటల్ సిఎం అంటూ విమర్శలు
- దమ్మంటే ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చిద్దాం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ సవాల్



**హైదరాబాద్,ఫిబ్రవరి22 (ది క్రైం న్యూస్):** కాంగ్రెస్ ఏడాది పాలనపై అసెంబ్లీలో చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి -మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి...

### మహిళలకు నెలనెలా...2500 పథకం

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. సాయంత్రం కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ఆయుష్మాన్ భారత్ పథకంపై నిర్ణయం తీసుకున్నారు. ఇక రేఖా గుప్తా ప్రమాణస్వీకారం రోజునే అతిషి ప్రెస్‌మీట్ పెట్టి.. తొలి కేబినెట్‌లోనే మహిళలకు రూ.2,500 పథకంపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు కదా? అని నిలదీశారు. ఈ పథకం ఎప్పుడు అమలు చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. దీనిపై శుక్రవారం రేఖా గుప్తా స్పందిస్తూ.. ఒక్క రోజు కాకముందే అతిషి విమర్శలు చేస్తున్నారంటూ తప్పుపట్టారు. కాంగ్రెస్, ఆప్ పాలించిన రోజులు గుర్తుచేశారు. మీరేం చేశారంటూ రేఖా గుప్తా తిరిగి ప్రశ్నించారు. తాజాగా మరోసారి అతిషి.. మహిళలకు రూ.2,500 పథకం గురించి లేఖ రాశారు. దీనిపై రేఖా గుప్తా ఎలా స్పందిస్తారో చూడాలి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48, ఆప్ 22 సీట్లు సాధించాయి. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కాషాయ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అనూహ్యంగా రేఖా గుప్తాకు ముఖ్యమంత్రి పదవి దక్కింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినా.. ఆర్ఎస్ఎస్‌తో మంచి సంబంధాలు ఉండడంతో అవకాశం దక్కినట్లుగా వార్తలు వినిపించాయి.

### కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం మరో నాలుగు రోజుల్లో ముగియనుండడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.

### అమరావతి నిర్మాణ పనులకు ముమూర్తం ఖరారు

పనులు ప్రారంభంకానున్నట్లు వెల్లడించింది. . ఏప్రిల్ మొదటి వారం నుంచి అమరావతిలో 30 వేల మంది కార్మికులు పనులు చేస్తారని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో టెండర్లు ఖరారు ఆలస్యం అయ్యింది. టెండర్లు పిలుచుకోవచ్చు కానీ ఖరారు చేయవద్దని ఈసీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు దాదాపు 62 పనులకు సీఆర్డీఎ, ఏడీసీ టెండర్లను పిలిచింది. సుమారు 40 వేల కోట్ల విలువైన పనులకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మరో 11 పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రాధాన్య ప్రాజెక్టు తీసుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ స్వయంగా అమరావతి ప్రాంతాల్లో పర్యటించి అక్కడ నిలిచిపోయిన పనులను పరిశీలించారు. తరువాత చెన్నై ఐఐటీ, హైదరాబాద్ ఐఐటీలకు చెందిన నిపుణుల బృందం అమరావతి ప్రాంతాన్ని సందర్శించారు. అమరావతిలో సెక్రటేరియెట్, అసెంబ్లీ వంటి ఐకానిక్ భవనాల పటిష్టతపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేశారు. ఇక్కడ నిర్మాణాలకు ఎలాంటి డోకా లేదంటూ ఐఐటీ బృందం నివేదిక ఇచ్చింది. లాగే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్స్, ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు పటిష్టంగా ఉన్నాయని రిపోర్ట్ ఇచ్చారు. దాదాపు 40 వేల కోట్లకు సంబంధించి 62 పనులపై మార్చి 15 నుంచే శ్రీకారం చుట్టనున్నారు. మిగిలిన 11 పనులకు త్వరలో టెడర్లను పూర్తి చేసి రెండున్నరేళ్లలో అమరావతి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే అమరావతిలో పేరుకుపోయిన జంగిల్ క్లియరెన్స్‌ను పూర్తిస్థాయిలో తొలగించేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా పనులు ముందుకు సాగుతాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

### మారని ఎయిర్ ఇండియాతీరు

వేదికగా పేర్కొన్నారు. తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోమని ఆఫర్ చేశారని అన్నారు. కానీ వారికి ఇబ్బంది కలిగించడం ఇష్టంలేక తాను అదే విరిగిపోయిన సీట్‌లోనే గంటన్నర పాటు కూర్చొని ప్రయాణించానని తెలిపారు. ప్రయాణికుల నుంచి పూర్తి ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం ప్రయాణికులను మోసం చేసినట్లు కాదా అని మండిపడ్డారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా యాజమాన్యం తమ ప్రయాణికులను ఇటువంటి అసౌకర్యానికి గురికాకుండా చర్యలు తీసుకుంటుందా లేదంటే వారి అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి వాడుకుంటుందా అని ప్రశ్నించారు. కేంద్రమంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ స్పందిస్తూ.. ఆయనకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించగా.. స్వాతంత్యం÷-ర వచ్చాక 1953లో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయం చేశారు. సుమారు 69 ఏళ్ల తర్వాత 2022లో ప్రభుత్వం విమానయాన సంస్థ ఎయిరిండియాను టాటా గ్రూప్‌నకు అధికారికంగా అప్పగించింది.

### కుంభమేళాలో నడ్డా పవిత్ర స్నానం

సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు కూడా తరలివస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇప్పటికే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా మహాకుంభమేళాను సందర్శించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.

### లిఫ్ట్‌లో ఇరుక్కుని చికిత్స పొందుతున్న బాలుడు మృతి

ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో లిఫ్టుకు, గోడకు మధ్యలో బాలుడు ఇరుక్కుపోగా..కదిలే వీల్లేని పరిస్థితుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు, మొదటి అంతస్తుకు మధ్య లిఫ్టు ఆగిపోయింది. అర్ణవ్ హాహాకారాలు, మనవడిని రక్షించండంటూ తాత వేసిన కేకలతో అపార్ట్‌మెంట్‌వాసులు అప్రమత్తమయ్యారు. విద్యు త్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. నాంపల్లి ఇన్‌స్పెక్టర్ అప్పలనా యుడు, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ హుటాహుటిన అక్కడికి చేరుకోవడంతోపాటు డీఆర్ఎఫ్, అగ్నిమాపక బృందాలను, 108 అంబులెన్స్‌ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. తొలుత గ్యాస్‌కటర్‌తో లిఫ్టు గ్రిల్స్‌ను తొలగించే ప్రయత్నం చేసినా.. బాలుడి క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చివరికి లిఫ్టు గోడలను బద్దలుకొట్టారు. దాదాపు 90 నిమిషాలు శ్రమించి అతికష్టమ్మీద బాలుడిని బయటికి తీశారు. నడుము, కడుపు భాగానికి తీవ్ర గాయాలై.. అపస్మారకస్థితికి చేరిన బాలుడికి 108 వైద్య బృందం ఆక్సిజన్ అందించి..అనంతరం నిలోఫర్ ఆసుపత్రికి తరలించింది. ఐసీయూలో చికిత్స పొందుతూ బాలుడు శనివారం మధ్యాహ్నం మృతి చెందాడు. బాలుడిని బతికించేందుకు తీవ్రంగా శ్రమించినట్లు వైద్య బృందం తెలిపింది. మధ్యాహ్నం 12.30 గంటలకు బాలుడు మృతి చెందినట్లు వెల్లడించింది.

# శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ వద్ద...

**మొదటి పేజీ తరువాయి..**

పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమయ్యాయి. ఈ ఉదయం ఆ పనుల్లో ప్రమాదం చోటుచేసుకుంది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో పనులు జరుగుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాల నుంచి టన్నెల్ ద్వారా వెనుకబడిన నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరందించేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో సొరంగ మార్గం నిర్మిస్తున్నారు. ఆ పనుల్లో మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమయంలో కార్మికులు పని చేస్తుండగా.. ఆకస్మాతుగా పైకప్పు కూలి మట్టిపెల్లలు విరిగి పడ్డాయి. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా.. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఘటనాస్థలి వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. టన్నెల్‌లో పైకప్పు కూలి కార్మికులు గాయపడిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, అధికారులు ఉన్నారు. ఈ ప్రమాదంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం ఎలా జరిగిందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోపల చిక్కుకున్న వారిని క్షేమంగా తీసుకురావాలని.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. గమనించదగిన విషయం ఏమిటంటే, ఈ టన్నెల్‌లో నాలుగు రోజుల క్రితమే ఎడమవైపు పనులు ప్రారంభమయ్యాయి. అయితే, ఎంతో త్వరగా ఈ ప్రమాదం జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది. టన్నల్ బోర్ మెషిన్‌తో డ్రిల్లింగ్ జరుగుతుండగా, కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదం జరిగిన క్షణాల్లో టన్నెల్ లోపల పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భారీ శబ్దం రావడంతో సమీపంలోని కార్మికులు అప్రమత్తమై లోపలికి పరుగెత్తారు. అప్పటికే పైకప్పు కూలిపోవడంతో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. ప్రభుత్వం టన్నెల్ నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేయాలనే లక్ష్యంతో ఇంజినీర్లపై తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చినట్లు సమాచారం. సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏడాదిలోపు పనులు ముగియాలన్న లక్ష్యంతో ఇరిగేషన్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారు. అయితే, ఇలాంటి తక్షణ ప్రాజెక్ట్‌లలో పనుల నాణ్యతను విస్మరించడం ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే ఇరిగేషన్ అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి అసలు కారణం ఏమిటన్న దానిపై వారు సమగ్ర విచారణ చేపట్టారు. పనుల్లో ఎక్కడ తప్పిదొర్లిందో అంచనా వేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ ప్రమాదం తర్వాత టన్నెల్ వద్ద పనిచేస్తున్న కార్మికుల్లో భయం నెలకొంది. బాధిత కార్మికుల కుటుంబ సభ్యులు కూడా భద్రతా చర్యల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ అధికారుల నుండి మరిన్ని వివరాలు రావాల్సి ఉంది. ఈ ప్రమాదానికి నిజమైన కారణం ఏంటనే దానిపై త్వరలో స్పష్టత రానుంది.

# కులగణన రాహుల్ ఇచ్చిన అవకాశం

**మొదటి పేజీ తరువాయి...**ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాథ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు.

కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

### ఉన్నతాధికారి ఇంట్లో ముగ్గురు మృత్యువాత

**మొదటి పేజీ తరువాయి...**ఇచ్చారు. పోలీసులు వచ్చి తలుపులు తీయగా మనీశ్ ఒక గదిలో, ఆయన సోదరి షాలిని మరో గదిలో ఉరికి వేలాడుతూ కనిపించారు. వారి తల్లి వేరే గదిలో మంచంపై నిర్జీవంగా కనిపించింది. ఆ మృతదేహాన్ని తెల్లని వస్త్రంలో చుట్టి పూలు చల్లినట్లుగా ఉంది. పక్కనే వీరు ముగ్గురూ దిగిన ఫొటో ఉంది. దీంతో ఈ ఘటన అనుమానాలకు దారితీసింది. ఆమె ముందే చనిపోయి ఉండొచ్చని, లేకపోతే ముందే చంపేసి, వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే వారు మృతి చెందినట్లు కొచ్చి పోలీస్ కమిషనర్ మీడియాకు వెల్లడించారు. ఫొరెన్సిక్ పరీక్ష తర్వాత ఈ మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. అలాగే ఒక గదిలో డైరీని గుర్తించారు. విదేశాల్లో ఉన్న సోదరికి తమ మరణం గురించి సమాచారం ఇవ్వాలని, ఇంట్లో ఉన్న అన్ని పత్రాలను ఆమెకు అందించాలని కేరళ పోలీసులను ఉద్దేశించి అందులో పేర్కొన్నట్లు సమాచారం. దీంతో వీరు ఆత్మహత్యకు పాల్పడి ఉంటారన్న అనుమానాలు బలపడుతున్నాయి. మనీశ్ కుటుంబం స్వరాష్ట్రం ఝార్ఖండ్. ఆయన గతంలో కోళికోడ్ ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స్ విభాగంలో పనిచేశారు. తర్వాత సెంట్రల్ ఎక్సైజ్ అండ్ జీఎస్టీ విభాగానికి బదిలీ అయ్యారు. కొద్దినెలల నుంచి ఆయనతో పాటు తల్లి, సోదరి కూడా ఉంటున్నారు. ఇక షాలిని ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో తొలిర్యాంకు సాధించారు. ఆ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు సంబంధించిన కేసును సీబీఐ విచారిస్తోంది. ఈ కేసులో ఆమె నిందితురాలిగా ఉన్నారు. దీంతో మనస్తాపానికి గురై వీరి కుటుంబం ఆత్మహత్య చేసుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇటీవల మనీశ్ లీవ్ పెట్టింది కూడా ఆ లీగల్ కేసు పనిమీదే అని తెలుస్తోంది. దీనిపై దర్యాప్తు జరుగుతోందని పోలీసులు తెలిపారు.

### నేటి గ్రూప్-2 పరీక్షలు

**మొదటి పేజీ తరువాయి....** తమ పరీక్షా కేంద్రాలను చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి చేరుకోవాలని, అవసరమైన పత్రాలను కూడా తీసుకురావాలని కమిషన్ ఈ సందర్భంగా సూచించింది. ఏపీపీఎస్సీ అభ్యర్థుల పరీక్షకు సంబంధించిన సమాచారాన్ని తమ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులకు ఎలాంటి సందేహాలైనా ఉంటే, వారు కమిషన్ అధికారిక నంబర్ లేదా ఇమెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో రేపు జరిగే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షల కోసం అభ్యర్థులు తమ సన్నాహాలను పూర్తి చేసుకోవాలని కమిషన్ సూచనలు జారీ చేసింది. పరీక్షకు హాజరయ్యే సమయంలో నిబంధనలను పాటించాలని సూచించింది. మరోవైపు ఏపీపీఎస్సీ ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది.

# తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి...**మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు.తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్.. అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలన్నారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్‌తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటీశ్వరులైన మహిళలను మాత్రమే రేవంత్ ఓట్లు అడగాలన్నారు. తెలంగాణ దివాలా తీసిందని.. గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర్ఖపు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్‌ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని.. ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ.. రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే.. కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌పై కూడా కేటీఆర్ ÷ర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు.

రేవంత్, సంజయ్‌లు.. ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్‌లో చెప్పుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్‌కు రేవంత్ రెడ్డి.. 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే.. మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కృష్ణజాలల దోపిడీ విషయంలో అసెంబ్లీలో ఎండగడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

### బెంగళూరులో దారుణ ఘటన

**బెంగళూరు, ఫిబ్రవరి 22(ది క్రైం న్యూస్):** బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. కోరమంగళ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ హోటల్‌లో 33 ఏళ్ల మహిళపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గురువారం జ్యోతి నివాస్ కాలేజీ జంక్షన్ వద్ద తాను వేచి ఉండగా.. దాదాపు 20 ఏళ్ల వయసు ఉన్న నలుగురు యువకులు వచ్చి తనతో మాటలు కలిపారని.. ఆ తర్వాత స్నేహంగా మెలిగి డిన్నర్‌కు ఆహ్వానించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు వెల్లడించారు. డిన్నర్ పూర్తయ్యాక ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి.. ఓ ప్రైవేటు హోటల్ టెర్రాస్‌పైకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి ఒడిగట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం గురించి ఎవరికీ చెప్పొద్దని ఆమెను బెదిరించి.. శుక్రవారం ఉదయం 6గంటలకు విడిచిపెట్టారని పేర్కొన్నారు. ఉదయం ఇంటికి చేరుకున్నాక జరిగిన దారుణం గురించి భర్తకు వివరించగా.. పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. బాధిత కుటుంబం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ కమిషనర్ సారా ఫాతిమా మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 7.30 -8గంటల సమయంలో ఈ ఘటనపై తమకు సమాచారం అందిందన్నారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నలుగురు నిందితులను అరెస్టు చేసి.. బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉన్నట్లు తెలిపారు. అయితే, ఆ యువకులతో ఆమె ఎందుకు వెళ్లారనే విషయాన్ని తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. దిల్లీకి చెందిన ఈ మహిళ తన భర్తతో బెంగళూరులో స్థిరపడ్డారని, ఆమె క్యాటరింగ్ సర్వీసెస్‌లో పనిచేస్తుందని పోలీసులు వివరించారు. నిందితులు తమ స్నేహితుడిని కలిసేందుకు అక్కడికి వెళ్లినట్లుగా ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అయితే, ఈ నలుగురికీ ఒకరితో మరొకరికి పరిచయం ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుల్లో ముగ్గురు పశ్చిమ బెంగాల్‌కు చెందినవారు కాగా.. ఒకరు ఉత్తరాఖండ్‌కు చెందినవారిగా గుర్తించారు. వీరంతా వివిధ హోటళ్లలో చెఫ్‌లు, వెయిటర్లు, హెల్పర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు.

# ఒక్కరోజే 1.29కోట్ల మంది...

**మొదటి పేజీ తరువాయి...**సంగమంలో పుణ్య స్నానాలు చేసినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు ఫిబ్రవరి 26 నాటికి ఈ భక్తుల సంఖ్య 65 కోట్లకు పైగా చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే చివరి రోజుకు మరో నాలుగు రోజుల సమయం ఉంది. ఈ క్రమంలో ముఖ్యంగా శివరాత్రి చివరి పవిత్ర స్నానోత్సవం కోసం భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శనివారం సంగమంలో పవిత్ర స్నానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉప ముఖ్యమంత్రి బ్రిజేష్ పాఠక్, మంత్రులు స్వతంత్ర దేవ్ సింగ్, నంద్ గోపాల్ గుప్తా కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు. ఈ నాయకులందరూ కలిసి సంగమంలో స్నానం ఆచరించారు. ఆ తర్వాత నడ్డా తన కుటుంబంతో కలిసి సూర్య భగవానుడికి ప్రార్థనలు చేసి, గంగా తల్లికి చీర, కొబ్బరికాయ, పూలు భక్తితో సమర్పించారు. ఈ సందర్భంగా నడ్డా ఇద్దరు పిల్లలు కూడా సంగమంలో స్నానం చేసేందుకు ఆయనతో కలిసి వచ్చారు. మహా కుంభమేళాలో ఇప్పటివరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్, ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఎంపీ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ పుణ్య స్నానం చేశారు. దీంతోపాటు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, హర్యానా సీఎం నయాబ్ సింగ్ సైనీ, మణిపూర్ సీఎం ఎన్ బిరేన్ సింగ్, సీఎం యోగి, ఆయన మొత్తం మంత్రివర్గం, అఖిలేష్ యాదవ్, రవి కిషన్, కవి కుమార్ విశ్వాస్ కూడా పవిత్ర స్నానం చేశారు. మరోవైపు 73 దేశాల ప్రతినిధులు, భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యాల్ వాంగ్‌చుక్ సహా అనేక మంది ఇతర ప్రముఖులు కూడా ఈ సంగమంలో స్నానం చేశారు. మహా కుంభమేళా చివరి తేదీ ఫిబ్రవరి 26కి ఇంకా కొన్ని రోజులే ఉంది. దీనికి తోడు ఆరోజు మహా శివరాత్రి పండుగ వస్తున్న నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమృత స్నానం చేయనున్నారు. ఇది 144 సంవత్సరాల తర్వాత వస్తున్న అద్భుతమైన యాదృచ్ఛికమని పండితులు చెబుతున్నారు. ఆ క్రమంలో శివుని ఆరాధనలో సంగమంలో స్నానం చేయడం ద్వారా భక్తులకు ఎంతో పుణ్యం లభిస్తుందని పండితులు అంటున్నారు. మహాశివరాత్రి రోజున భక్తులు ప్రత్యేకంగా శివలింగానికి అభిషేకం చేసి రాత్రంతా జాగరణ చేస్తారు. మహాశివరాత్రి రోజు ఉపవాసం కూడా ఉంటారు. ఈ కారణంగా ప్రయాగ్‌రాజ్‌లో జనసమూహం మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే దీని కోసం ప్రభుత్వం కొత్త ఎ÷-లాన్స్ అమలు చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో జిల్లా యంత్రాంగం, పోలీసులు ఉత్తర రైల్వే అధికారుల సహకారంతో కొత్త ప్రణాళికను రూపొందించారు. వంతెనపై తోపులాటలు జరగకుండా, జనసమూహం పెరగకుండా ఉండేందుకు ప్రత్యేక ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఉంటాయి. దీంతోపాటు వారణాసి జంక్షన్, కాంట్ రైల్వే స్టేషన్ వద్ద హోల్డింగ్ ప్రాంతాన్ని పెంచాలని నిర్ణయించారు. ఒకే చోట రద్దీని నివారించడానికి, వివిధ మార్గాల్లో ప్రయాణించే ప్రయాణీకులకు ప్రత్యేక హోల్డింగ్ ప్రాంతాలు ఉంటాయి. ప్రయాణ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండటానికి రిజర్వ్ చేసుకున్న టిక్కెట్లు ఉన్న ప్రయాణీకులకు మొదట ప్రాధాన్యత ఇస్తారు. ఎ÷-లాట్‌ఫామ్‌లపై రద్దీని నివారించడానికి, రైళ్లు ఆలస్యంగా లేదా గంటల తరబడి వచ్చే వ్యక్తులు హోల్డింగ్ ప్రాంతంలో వేచి ఉండాల్సి ఉంటుంది. స్టేషన్లలో ప్రకటనల ద్వారా వచ్చే రైళ్ల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుంది. దీని కారణంగా, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం ఉండదు. వారు తమ రైళ్లను మిస్ అవకుండా ఉంటారు. ఎ÷-లాట్‌ఫామ్‌పైకి వెళ్లే ముందు, ప్రయాణీకులు తమ టిక్కెట్లను చూపించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే వారిని వెళ్లడానికి అనుమతిస్తారు. ఇది కాకుండా ఇతర మార్గాల్లో వెళ్లే వారికి జనసమూహాన్ని రోడ్డు నుంచి నేరుగా వారి ఎ÷-లాట్‌ఫామ్‌లకు పంపడానికి సన్నాహాలు జరుగుతాయి. మహా కుంభమేళాకు వెళ్లేందుకు యూపీకి చెందిన 1200 రోడ్డు బస్సులను రిజర్వ్‌లో ఉంచారు. ఫిబ్రవరి 21 నుంచి 28 వరకు మహా కుంభమేళాకు ఈ 1200 బస్సులు రిజర్వ్ చేయబడతాయి. ఇది కాకుండా ప్రస్తుతం సంగం ప్రాంతంలో మరో 750 షటిల్ బస్సులు నిరంతరం నడుస్తున్నాయి. మహాశివరాత్రికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు ప్రభుత్వం ముందుగానే సిద్ధమైంది.

# ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి

## - పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - ఎమ్మెల్సీ ఎన్నికల పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని,డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని, ఎన్నికల



ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు. జిల్లాలో పోలింగ్ సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు.ఫిబ్రవరి 27న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సిబ్బంది మిషన్ భగీరథ ట్యాప్‌లను వినియోగించుకోవాలి

## - ప్రతి ఫ్లోర్‌కు రెండు మంచి నీటి వాటర్ ట్యాప్‌ల ఏర్పాటు

## - త్రాగునీటికి వాటర్ ట్యాప్‌లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మిషన్ భగీరథ ద్వారా సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన త్రాగునీటి వాటర్ ట్యాప్‌లను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో త్రాగునీటి వాటర్ ట్యాప్ లను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఒక యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ బల్క్ నీటి సరఫరాకు అనుసంధానం చేశామని, కలెక్టరేట్ లోని ప్రతి ఫ్లోర్ లో రెండు వాటర్ ట్యాప్ లను ఏర్పాటు చేశామని అన్నారు. యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ద్వారా మిషన్ భగీరథ బల్క్ నీరు శుద్ధి చేసి ట్యాప్ లో స్వచ్ఛమైన జలం మనకు వస్తుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అన్ని శాఖలు అధికారులు, సిబ్బంది



త్రాగు నీటి ట్యాప్ లను వినియోగించుకోవాలని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుంచి త్రాగునీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, ఏ.ఓ.శ్రీనివాస్, అందరూ జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి దివ్యౌషదం తెల్లకల్లు...

- ప్రకృతిసిద్ధంగా లభించే కల్లునే సేవించాలి
- కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం
- ఇంగ్లీస్ మందులు ఆరోగ్యానికి హానికరమే
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. శనివారం ఉదయం మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్ధంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో



సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ, బీర్‌లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హానికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు. ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.





# సకాలంలో పన్నులు చెల్లించండి, పట్టణ అభివృద్ధికి సహకరించండి...

## - హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య



**హుజురాబాద్ ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** హుజురబాద్ పట్టణ ప్రజలు సకాలంలో పనులు చెల్లించి పట్టణ అభివృద్ధి సహకరించాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే సమ్మయ్య ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటివరకు సుమారు 84% పన్నులు వసూలు అయినవి అని త్వరలోనే 100% వసూలు చేసి రాష్ట్రంలోనే హుజురాబాద్ మున్సిపాలిటీ ముందంజలో ఉంచుతామని, ఇందుకు పట్టణ ప్రజలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు పాతకాల సంపత్, తిలక్, కే రవీందర్, నూనె రమేష్, కొమురయ్య ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పొనగంటి సాత్విక్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సాయి వికలాంగుల పాఠశాల నందు జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి. సంపత్ –శ్రీలత కుమారుడు సాత్విక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు మాట్లాడుతూ సాత్విక్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు భోజన ఏర్పాటు చేశారని, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారని తెలిపారు. సాయి వికలాంగుల పాఠశాల ప్రారంభించినప్పటి నుండి కన్నీటి వరకు పాఠశాలకు అన్ని సహాయ సహకారాలు అందిస్తున్న పొనగంటి సంపత్ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు వారు తెలిపారు.

# అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించిన డైరెక్టర్ పి అండ్ పి





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. నూతనంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ గా పదవి భాధ్యతలను స్వీకరించి మొదటి సారిగా జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు ఇతర అధికారులు సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంబధిత అధికారులతో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సంబంధించిన సాల్వేజింగ్ పనులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ఎస్వోటు జియం బండి సత్యనారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు రాజేంద్ర కుమార్, టి.రఘురాం, పి.డి.సుధాకర్, షబిరుద్దీన్, రాజేశం, మతీన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

### మన దేశ వ్యవహారాల్లో

# వేలు పెడుతున్నదెవరు ?

స్వాతంత్ర్యానంతరం మనం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాం. ఇటీవల మళ్లీ అలాంటి కుయుక్తులు సాగుతున్నాయి. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. మనదేశఅంతర్గత వ్యవహారాల్లో బైడెన్ ప్రభుత్వం జోక్యం చేసుకున్నట్లు వెల్లడయ్యింది. అదికూడా ఎన్నికల వ్యవహారంలో తలదూర్చి నిధులు కేటాయించినట్లుగా తెలుస్తోంది. ఇక్కడ ఓ విషయం గమనిస్తే..కాంగ్రెస్ నేత రాహుల్ గతంలో అమెరికాలో పర్యటించారు. ఆయన అక్కడే ఉండి మనదేశ అంతర్గత వ్యవహారాలపై అనేకం మాట్లాడారు. ఆ తరవాతే ఆదానీ గ్రూపుపై హిండెన్‌బర్గ్ నివేదిక వచ్చింది. ఇప్పుడు ట్రంప్ మరో బాంబు పేల్చారు. ఈ రెంటికీ ఏమైనా సంబంధం ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. వీటిని జాగ్రత్తగా గమనిస్తే అనుమానాలు ఉన్నట్లు రాజకీయ నిపుణులు కూడా భావిస్తున్నారు. అయితే అంతర్గ వ్యవహారాల్లో దూరి దేశాన్ని అస్థిరపరచాలన్న చీప్ ట్రిక్స్ ఆడారా అన్నది ముమ్ముందు తేలనుంది. భారత్, అమెరికాలు ప్రపంచంలో రెండు అతి పెద్ద ప్రజాస్వామిక దేశాలు మాత్రమే కాదు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు కూడా. ఆర్థిక సత్తాలో ప్రథమ స్థానంలో ఉన్న అమెరికా, ఐదవ స్థానంలో ఉన్న భారత్ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడడం ప్రపంచానికీ అత్యంత ప్రయోజనకరంగా మారనుంది. అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్‌ను అమెరికా వదులుకోవడానికి సిద్దంగా లేదు. అలాగే అనేకమంది మన మేధావులు ఇప్పుడు అమెరికన్ ఐటిని శాసిస్తున్నారు. గతంలో మోదీ పర్యటనతో భారతీయ అమెరికన్లలో ఒక రకమైన ఆత్మ స్థైర్యం, బలం ఏర్పడిందనడంలో సందేహం లేదు. అమెరికా జనాభాలో ఒక శాతంగా ఉన్న భారత అమెరికన్లు ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నారు. ఈ క్రమంలో కొందరు అస్థిరపరచే చర్యలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇలాటి వారిపై కఠినంగా ఉండాల్సిందే. నిజానికి మనం ఏ దేశంలోనూ వేలుపెట్టే అవకాశం తెచ్చుకోం. ఇతరులు జోలికి వస్తే ఊరుకోం. ఏ దేశానికైనా పటిష్టమైన విదేశాంగ విధానం ఉండాలి. ప్రపంచ దేశాల్లో ఇదే ముఖ్యం. ఇతర దేశాలు కష్టసమయాల్లో ఉంటే ఆదుకోవాలి. అన్నార్తులను ఆదుకునే ప్రయత్నం చేయాలి. ఇరుగుపొరుగుతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ముందునుంచీ మనం పాటిస్తున్నాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే..సర్వస్వతంత్రంగా మనగలగేలా మన గత పాలకులు, ప్రస్తుత పాలకులు వ్యవహరిస్తున్నారు. గతంలో పాక్ మంత్రులు పలువురు ఇలాగే ప్రేలారు. తల్లిపాలు తాగి రొమ్ముగుద్దే రకంలో పాక్ ముందుంటుంది. ఇప్పుడు బంగ్లా తోడయ్యింది. బిబిసి కూడా అడపాదడపా తన కుట్రలను వెల్లడిస్తోంది. మొన్నటికి మొన్న మాజీ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఇంటర్వ్యూలో కూడా బిబిసి అడిగిన ప్రశ్నలు దాని కుత్సిత స్వభావాన్ని బయటపెట్టాయి. ఆదానీ విషయంలో కూడా అమెరికా హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను గర్హించాల్సిందే. దేశంలో మనం నిలదీయాల్సిన సమస్యల్లో విదేశీయులను తలదూర్చేలా చేయడం వల్ల అంతర్జాతీయంగా మనపరువును మనమే పోగొట్టుకున్న వారం అవుతాం. నిజానికిమోదీ హయాంలో ప్రపంచ దేశాల్లో భారత్‌కు లభించినంత గుర్తింపు మరే ప్రధానమంత్రి హయాంలో లభించలేదన్న విషయం ఎవరైనా గుర్తించాల్సిందే. కరోనా సమయంలో అనేక పేద దేశాలకు ఉచితంగా వ్యాక్సిన సరఫరా చేసి వారికి అండగా నిలిచారు. అలాగే టర్కీ, సిరియా భూకంప బాధితులకుఅండగా నిలిచిన మన బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. గత పదేళ్లలో మోదీ ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలోనూ పర్యటించి భారత్‌కు అంతర్జాతీయంగా అనితరసాధ్యమైన గుర్తింపు తీసుకుని వచ్చారు. ఏదేశమేగినా మోడీ గురంచి చర్చించుకునేలా చేశారు. విదేశాగ విధానంలో మోడీ కొత్త ఒరవడిని సృష్టించారు. అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలతోపాటు చైనాతో కూడా సత్సంబధాలు నెలకొల్పడంలో మోడీ విజయం సాధించారు. చిన్నిచిన దేశాలకు ఆపన్నహస్తం అందించడం ద్వారా భారత్ వారికి అండగా నిలుస్తుందన్న భరోసా ఇచ్చారు. భారతదేశంలో విచ్ఛిన్నకర శక్తులను ఏరివేయడం, కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదానికి కళ్ళెం వేయడం వెనుక ప్రపంచ దేశాల అండదండలున్నాయని,మోదీ వివిధ దేశాధినేతలతో ఏర్పర్చుకున్న సత్సంబంధాల వల్లే ఇవాళ మనకు అంతర్జాతీయ మద్దతు లభిస్తున్నదని విదేశీ వ్యవహారా లను పరిశీలించే వారెవరికైనా అర్థమవుతుంది. పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించడం, ఇస్లామిక్ దేశాలు కూడా ఆ దేశానికి మద్దతు నీయకపోవడం, అంతర్జాతీయంగా పాకిస్థాన్ ఏకాకి కావడం మొదలైన పరిణా మాలు భారత్‌కు అంతర్జాతీయంగా ఉన్న పట్టును సూచిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికా అండదండలు బలంగా లభించాయని స్పష్టమవుతోంది. ప్రపంచంలో మోడీ సమర్థ నేతగా ఎదగడం వల్లనే అనేక దేశాలు ఇప్పుడు భారత్‌వైపు చూస్తున్నాయి. ఈ రకమైన మద్దతు ద్వారా మనదేశ ప్రతిభ విస్తరించడమే గాకుండా ప్రపంచంలో మనకు పెద్దన్న పాత్రను కట్టబెడుతున్నాయి. ప్రధానంగా ఇస్లామిక్ టెర్రరిజంపై పోరాడుతున్న దేశంగా భారత్‌తో కలసి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. అందులో అమెరికా కూడా ఉంది. అందుకే అమెరికాలో మోదీ పర్యటించినప్పుడల్లా ప్రపంచం ఆసక్తిగా చూస్తోంది. ఇరు దేశాల్లో గతంలో ఎన్నడూ లేనంత చెలిమి నెలకొంది. ముఖ్యంగా మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత్ – అమెరికాల మధ్య సాన్నిహిత్యం మరింత పెరిగింది. భారత్, అమెరికా ప్రభుత్వాధినేతల మధ్య ఎన్నడూ లేని రీతిలో దృఢంగా వున్నాయి.ఉగ్రవాదం,ఆర్థిక అసమానతలు, రక్షణ సహకారం,ఇంటెలిజెన్స్ సమాచార పంపిణీ, పర్యావరణం, సైబర్ నేరాలు, ఇంధన భద్రత, కమ్యూనికేషన్ విప్లవం, వర్తక సంబంధాలు, పెట్టుబడులు, మార్కెట్ విస్తరణ, ఉపాధి కల్పన వంటి అనేక విషయాలపై అమెరికా భారత్‌లు ఒక స్పష్టమైన అవగాహనతో ఉన్నాయి. ఉగ్రవాదాన్ని కలిసికట్టుగా నిర్మూలించడం ఎంత ముఖ్యమో, ప్రపంచ మార్కెట్‌లో చైనా దూకుడు తగ్గించడం కూడా అంతే ముఖ్యమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. అమెరికా,చైనా దేశాల మధ్య పెరుగుతున్న స్పర్థలు, వాణిజ్య పోటీ భారత్‌కు ఎంతో ఉపకరిస్తుందనడంలో సందేహం లేదు. అంతేకాక అమెరికా టెక్నాలజీ సంస్థలకు భారత్‌లో లభిస్తున్న అతి పెద్ద వినియోగ మార్కెట్, బహిరంగ డేటా వరప్రదాయినిగా కనిపిస్తోంది. టెక్నాలజీ రంగంలో వస్తున్న మార్పులను వినియోగించుకోకపోతే ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని అందరికీ తెలుసు. ఈ క్రమంలో ఎలాంటి సవాళ్లనయినా తిప్పికొట్టగలగాలి.

# పద కవితా పితామహుడు అన్నమాచార్యుడు



**ఫిబ్రవరి 23... అన్నమాచార్య వర్ధంతి**


దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు, తెలుగు సాహితీ చరిత్రలో ప్రథమ వాగ్గేయ కారుడు అన్నమాచార్యుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్చ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు.అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

# దేశ తొలి విద్యా మంత్రి అబుల్ కలాం

**ఐ ఐ టి వ్యవస్థాపకుడు ఆజాద్**

**ఫిబ్రవరి 22... అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి**

దేశంలో విద్య అభివృద్ధికి తొలి బాట వేసిన విద్యాధికుడు అబుల్ కలాం ఆజాదే. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపు కుంటారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ (నవంబర్ 11, 1888 ు ఫిబ్రవరి 22, 1958) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11 న మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కా నగరంలో జన్మించారు. ఆయన వంశస్తులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్ లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు/ మౌలానాల వంశం నుండి వచ్చారు. ఆయన తల్లి అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాలు గల ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారత దేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు.1890 లో అయన తమ కుటుంబంతో కలకత్తా వచ్చారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించారు. ఆయన విద్య ఇంట్లో సాగింది. మొదట తండ్రి పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం నేర్చుకున్నారు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నారు. ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందారు. ఆయన దివ్య ఖురాన్ పై భాష్యం రాశారు. స్వయంగా కవి సాహితీవేత్త అయిన ఆయన 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను రాశారు. విదేశాల నుంచి తిరిగి వచ్చాక ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అయిన విషయం ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాలలో, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బాంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించ సాగారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశం యొక్క స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తున్నాదని భావించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించారు.1912 లో మౌలానా అబుల్ కలాం



ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ –ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు. మౌలానా ఆజాద్, గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయినారు. ఆయనను ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగడ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై, 1946 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించారు.ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డు ఇచ్చింది. అంతేకాదు ఆయన పేరిట పలు విద్యాసంస్థలు కూడా నెలకొల్ప బడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వ విద్యాలయం సహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వ విద్యాలయాలు స్థాపించ బడ్డాయి. ఆయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును "జాతీయ విద్యా దినోత్సవం"గా నిర్ణయించింది.భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మన దేశంలో విద్యావ్యవస్థ పటిష్టతకు, విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు అంకిత భావంతో పనిచేశారు. చిన్నపిల్లల్లో ప్రాథమిక విద్యను ప్రోత్సహించడానికి పిల్లలను పాఠశాలల్లో చేర్పించడాన్ని ప్రోత్సహించారు. పాఠశాలలు, కళాశాలల నిర్మాణానికి జాతీయ కార్యక్రమాన్ని ప్రణాళికను రూపొందించారు. 14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించే ఆలోచనను ఆయనే ముందుకు తెచ్చారు. అలాగే "ప్రతి ఒక్కరూ ప్రాథమిక విద్యను పొందడం వ్యక్తి జన్మహక్కుగా పరిగణించాలి. లేదంటే పౌరులుగా తమ విధులను పూర్తిగా నిర్వర్తించలేరు" అని అబుల్ కలామ్ ప్రాథమిక విద్య గురించి వివరించారు. అంతే కాదు, ఆడపిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో అనేక పథకాలను తీసుకొచ్చారు.ఆయన మార్గదర్శకత్వం మరియు నాయకత్వంలో విశ్వవిద్యాలయ గ్రాంట్ కమిషన్ (యుజిసి)ని విద్యా మంత్రిత్వ శాఖ 1953లో స్థాపించింది. అలాగే 1951లో అబుల్ నాయకత్వంలో మొదటి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్థాపించ బడింది. ఆయన ఒక దూరదృష్టిగల వ్యక్తి, భవిష్యత్ సాంకేతిక నిపుణులను రూపొందించడంలో ఐఐటీల సామర్థ్యాన్ని నమ్ముతారు. "ఈ ఇన్స్టిట్యూట్ స్థాపన దేశంలో ఉన్నత సాంకేతిక విద్య మరియు పరిశోధనల పురోగతిలో ఒక మైలురాయిగా మారుతుంది అనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు" అని మౌలానా ఆజాద్ పేర్కొన్నారు.గాంధీజీ ఆయనను "భారత ప్లాటో" అని, గాంధీ , నెహ్రూ ఆయనను మౌలానా, మీర్–ఎ–కారవాన్ అని పిలిచేవాడు. 1992లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది.

**–రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

### ఇంద్రజాలం కేవలం మాయా వినోదం మాత్రమే కాదు,

# ఒక విజ్ఞానపూరిత కళ

**ఫిబ్రవరి 23...ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవం**

ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవం అనేది ఇంద్రజాల కళను, ఇంద్రజాలికులను గౌరవించే ఒక ప్రత్యేకమైన రోజు. ప్రొతుల్ చంద్ర సర్కార్ గొప్ప భారతీయ ఇంద్రజాలికుడు. ఆయన పుట్టిన దినమైన ఫిబ్రవరి 23ను ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవంగా జరుపు కుంటారు.ఈ రోజున, ప్రపంచవ్యాప్తంగా ఇంద్రజాలికులు తమ నైపుణ్యాలను ప్రదర్శించి, ప్రజలను ఆశ్చర్య పరచడంతో పాటు, ఈ కళకు మరింత ప్రజాదరణ పెంచేలా చేస్తారు. ఇంద్రజాలం అనేది కేవలం మాయా వినోదం మాత్రమే కాకుండా, ఒక విజ్ఞానపూరిత కళ. ఇది ప్రేక్షకుల్లో ఉత్సాహం, ఊహాశక్తి, విచిత్రమైన అనుభూతిని కలిగించే గొప్ప కళారూపం.ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవం యొక్క ఖచ్చితమైన మూలాలు స్పష్టంగా తెలియకపోయినా, ఈ వేడుక 20వ శతాబ్దం మధ్యలో ప్రారంభమైనట్లు భావిస్తున్నారు. ఇంద్రజాల కళ యొక్క ప్రాముఖ్యత ఇంద్రజాల కళను ప్రోత్సహించడం. ఇంద్రజాలం అనేది అనాదిగా కొనసాగుతున్న ఒక పురాతన కళ. ఇది ప్రపంచ వ్యాప్తంగా అన్ని సంస్కృతులలో ప్రాచుర్యం పొందింది. ఈ దినోత్సవం ద్వారా ఈ కళను భవిష్యత్ తరాలకు అందించేందుకు అవకాశాలు కలుగుతాయి.ఇంద్రజాలికులు తమ నైపుణ్యాన్ని మెరుగు పరచడానికి అనేక సంవత్సరాలు శ్రమిస్తారు. వారు ప్రజలకు వినోదాన్ని అందించడానికి, ఆశ్చర్యపరిచే ప్రదర్శనలను రూపొందించడానికి నిరంతరం కృషి చేస్తారు. ఈ దినోత్సవం వారి కృషికి గౌరవం అర్పించే ఒక గొప్ప అవకాశం.ఇంద్రజాల ప్రదర్శనలు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని, మేజిక్‌పై మక్కువను పెంచుతాయి. ప్రత్యేకించి, పిల్లలకు ఇంద్రజాల ప్రదర్శనలు ఒక అద్భుత అనుభూతిని కలిగిస్తాయి. ఈ దినోత్సవం ఇంద్రజాల ప్రపంచాన్ని అనుభవించేందుకు ప్రజలకు ఒక అద్భుతమైన అవకాశం.ఇంద్రజాల కళ వేద కాలం నుండి మనకు తెలిసిన ఒక పురాతన కళ. ఇది ఈజిప్ట్, గ్రీకు, రోమన్, భారతీయ సంస్కృతులలో అనాదిగా ప్రాచుర్యంలో ఉంది. పురాతన గ్రంథాల్లోనూ ఇంద్రజాల ప్రదర్శనల గురించి వివరణలు ఉన్నాయి.యూరప్‌లో ఇంద్రజాలాన్ని కొంతకాలం మాంత్రిక విద్యగా భావించి నిషేధించగా, కొంతకాలానికి దీనిని వినోద కళగా గుర్తించారు.19వ శతాబ్దంలో ఇంద్రజాల కళకు కొత్త ఊపొచ్చింది. హ్యారీ హుడిని, జీన్ యూజీన్ రాబర్ట్ హౌడిన్, హెూఫ్మాన్, డేవిడ్ కాపర్‌ఫీల్డ్, పెన్ %ు% టెలర్ వంటి ప్రముఖ ఇంద్రజాలికులు ఈ కళను ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందేలా చేశారు.ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇంద్రజాలికులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ప్రత్యేకమైన ప్రదర్శనలు నిర్వహిస్తారు. విభిన్న దేశాల్లో ప్రముఖ ఇంద్రజాలికులు పాల్గొని ఇంద్రజాల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తారు. ఇంద్రజాల కళను నేర్చుకోవాలనుకునే వారికి ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇంద్రజాలికులు ఒకచోట చేరి తమ అనుభవాలను పంచుకుంటారు. కొత్త కొత్త ట్రిక్స్ పై చర్చలు జరుపుతారు.ప్రపంచ ఇంద్రజాలికుల దినోత్సవం అనేది ఈ అద్భుత కళను గౌరవించేందుకు, ఇంద్ర జాలికుల కృషిని గుర్తించేందుకు, ప్రజలను మంత్ర ముగ్ధులను చేసేందుకు జరుపుకునే ఒక విశేషమైన రోజు. మాయా కళలో నిజమైన విజ్ఞానాన్ని, వినో దాన్ని కలిపి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచే ఇంద్రజాలి కులకు ఈ రోజు ఒక గొప్ప గౌరవ సూచకం.

**–రామ కిష్టయ్య సంగన భట్ల,**
**జర్నలిస్ట్ కాల మిస్ట్...9440595494**

### భారత మాయాజాల

# ప్రపంచపు అగ్రశిఖరం..

ఫిబ్రవరి 23.. పి.సి. సర్కార్ జయంతి




పి.సి. సర్కార్ భారత దేశపు అత్యంత ప్రఖ్యాత ఇంద్రజాలికుడు. 20వ శతాబ్దంలో "ఇండియన్ హౌడిని"గా పేరుగాంచిన ఆయన, భారతీయ ఇంద్రజాల కళను ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప కళాకారుడు. అతని వినూత్నమైన ప్రదర్శనలు, అత్యద్భుతమైన మాయా కౌశల్యాలు, భారతీయ సంప్రదాయాన్ని ఇంద్రజాలంలో కలిపిన విధానం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. ప్రోతుల్ చంద్ర సర్కార్ 23 ఫిబ్రవరి 1913న ఆసిక్‌పూర్, తాంగాయిల్ జిల్లా, బ్రిటీష్ ఇండియా (ప్రస్తుతం బంగ్లాదేశ్)లో జన్మించారు. ఆయన తండ్రి కూడా ఒక ఇంద్రజాల కళాకారుడు. చిన్నతనం లోనే ఇంద్రజాల కళపై ఆసక్తిని పెంపొందించు కున్నాడు.పి.సి. సర్కార్ తన మాయా ప్రదర్శనల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్నాడు. ఆయన భారతీయ సంప్రదాయ దుస్తులు ధరించి, హైప్‌నోటిక్ మంత్రాలతో ప్రేక్షకులను ఆశ్చర్య పరిచేవాడు. ఆయన "సా–రే–గా–మా" మాయా ట్రిక్ %–% ప్రపంచ ప్రసిద్ధమైన మాయాజాల ప్రదర్శనలలో ఒకటి."ఎగిరే కత్తి" ప్రదర్శన %–% గాల్లో తేలే కత్తి విన్యాసం."ఇంద్రజాల దర్పణం" %–% ఆయనే ఓ సజీవ కడగండ్లుగా మారినట్టు ప్రదర్శించేవాడు."జిగ్‌సా మానవుడు" %–% శరీరాన్ని ముక్కలుగా విభజించినట్టు చూపించే మాయాజాలం."గోల్డెన్ ఫిష్ ట్రిక్" %–% ఖాళీ పాత్రలో నీటిని బంగారు చేపలుగా మారుస్తాడు.ఆయన యూరోప్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, రష్యా వంటి అనేక దేశాలలో ప్రదర్శనలు ఇచ్చాడు.1950లలో లండన్ మరియు టోక్యోలో అతని ప్రదర్శనలు విశేష ప్రజాదరణ పొందాయి.1956లో "ది గ్రేట్ ఇండియన్ ఇల్యూజనిస్ట్" అనే బిరుదును పొందాడు.1964లో పద్మశ్రీ పురస్కారం %–% భారత ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందజేసింది. ఇంద్రజాలంపై అనేక పుస్తకాలను రచించాడు. ఆయన కుమారుడు కూడా ప్రఖ్యాత ఇంద్రజాలికుడు. భారతీయ ఇంద్రజాల కళను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత సాధించాడు. భారతీయ సంప్రదాయాలను మాయాజాలంతో మిళితం చేసి "ఇండియన్ స్టైల్ ఇల్యూజన్" అనే ప్రత్యేక శైలిని అందించాడు. భారతదేశంలో ఇంద్రజాల కళ ప్రాచుర్యం పొందేలా చేశాడు. 6 జనవరి 1971, హెూక్కైడో, జపాన్ లో మరణించాడు. ఆయన కుమారుడు పి.సి. సర్కార్ (జూనియర్) తన తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆధునిక ఇంద్రజాల కళకు కొత్త పుంతలు తొక్కుతున్నాడు. భారతదేశంలో ఇప్పటికీ పి.సి. సర్కార్ పేరు గౌరవప్రదంగా చెప్పబడుతోంది.పి.సి. సర్కార్ భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప మాయాజాల కళాకారుడు. ఆయన మాయాజాలం కేవలం వినోదం మాత్రమే కాదుబీ అది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి తెలియజేసిన గొప్ప సాధనం. ఆయన ప్రదర్శనలు, ట్రిక్స్, పుస్తకాలు ఇంద్రజాల కళను ప్రేమించే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి."ఇంద్రజాలం ఒక కళ మాత్రమే కాదు %–% అది మానసిక మేధస్సును విప్పి చూపే అద్భుత ప్రపంచం!" %–% పి.సి. సర్కార్

**–రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాల మిస్ట్...9440595494**

### కులగణనతో

# బిసిల భవిష్యత్ అంధకారం

### –కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**నిజామాబాద్,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ప్లలె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్య క్షులు దినేష్ , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠా అరెస్ట్

**మదనపల్లె,ఫిబ్రవరి22(ది క్రైం న్యూస్):** గంజాయి ముఠాను శనివారం రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.2.5 లక్షల విలువ చేసే 20 కిలోల గంజాయిని పట్టుకున్నారు. స్థానిక రెండో పట్టణ పోలీస్ట స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యానాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు వచ్చిన పక్కా సమాచారం మేరకు క్రైమ్ సీఐ చంద్రశేఖర్, రెండో పట్టణ సీఐ రామచంద్ర, రూరల్ సిఐ సత్యనారాయణ, క్రైమ్ సిబ్బంది తదితరులు గంజాయి సరఫరా రథారులపై డేగ కన్ను వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మదనపల్లి పట్టణం చంద్రా కాలనీకి చెందిన భాగ్యమ్మ (31), ఆవుల శివమ్మ (24), ఆవుల అనిల్ (27)లు గంజాయి విక్రయిస్తూ పట్టుపడ్డారన్నారు. వీరి వద్ద నుంచి రూ.2.5 లక్షలు విలువ గల 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పలమనేరు, పుంగనూరు, పిటిఎం పోలీస్ స్టేషన్లో భాగ్యమ్మ పై గతంలో మూడు గంజాయి కేసులు కూడా నమోదయ్యాయని డీఎస్పీ తెలిపారు.

# రామగుండం కమిషనరేట్, తెలంగాణ పోలీస్‌కు మంచి పేరు తేవాలి

## • సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ దర్బార్ • రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించి రామగుండం కమిషనరేట్‌కి, తెలంగాణ పోలీస్‌కు మంచిపేరు తీసుకురావాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి అధికారులకు, సిబ్బందికి కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ దర్బార్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి ఎం.శ్రీనివాస్ హాజరై స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి సిబ్బందితో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అందించిన వినతుల్లో సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామని అన్నారు. స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుందని, క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడం ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న పోలీస్ దర్బార్‌లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్‌కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చని అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని, కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తుందని, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబం రోడ్డున పడుతుందని, ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు కుటుంబం గురించి ఆలోచించాలని సూచించారు. బయట డ్యూటీస్‌కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటే సంబందిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తనతో విదులు నిర్వర్తించినప్పుడు అధికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బంది చేయాల్సిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఇటుక బట్టీలకు ఉచితంగా ఎన్టీపీసీ బూడిద

## • బూడిద చెరువు పై కథనాలు అవాస్తవం • లోడింగ్ ఖర్చులు మాత్రమే చెల్లిస్తున్నాం • ఇటుకల బట్టీల నిర్వాహకులు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఇటుక బటీలకు ఎన్టీపీసీ యాజమాన్యం యాష్ (బూడిద) ఉచితంగానే అందిస్తోందని బూడిద చెరువుపై వస్తున్న కథనాలు అవాస్తవమని, పెద్దపల్లి ప్రాంత ఇటుక బట్టీల యాజమాన్య సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంఎస్ఎం ద్వారా 114 యూనిట్ల యాష్ ఉచితంగా ఇటుకబట్టీలకు ఇచ్చేందుకు ఎన్టీపీసీ యాజమాన్యం అంగీకరించడంతో యాష్ వాడుతున్నామని పేర్కొన్నారు. బట్టీలకు తరలించే యాష్ వాహనాల్లో లోడింగ్ కోసం ఖర్చులు మాత్రమే తాము చెల్లిస్తున్నామని చెప్పారు. బూడిద చెరువు వద్దకు వాహనాలు వెళ్ళడానికి రోడ్లు, వాటర్ క్యూరింగ్, లోడింగ్ తదితర ఖర్చుల కోసం మాత్రమే తాము డబ్బులు చెల్లిస్తున్నామని, ఎలాంటి అవినీతి అక్రమాలు జరగడం లేదని చెప్పారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బట్టిలకు ఉచితంగా యాష్ ఇవ్వాలని అనేక సార్లు ప్రభుత్వం ద్వారా ఎన్టీపీసీ యాజమాన్యంపై తెచ్చిన ఒత్తిడి ఫలితంగా మాకు మేలు జరిగిందని అన్నారు. ఉచితంగా యాష్ తీసుకెళ్లేందుకు ఎన్టీపీసీ యాజమాన్యాన్ని ఒప్పించి అనుమతి ఇప్పించిన ఎమ్మెల్యే



మక్కాన్ సింగ్ కు బట్టీల యజమానులు కృతజ్ఞతలు తెలిపారు. బట్టీలకు సరఫరా అయ్యే యాష్ కు ఎవరూ తమవద్ద అక్రమంగా డబ్బులు వసూల్ చేయడం లేదన్నారు.తమకు ఉచితంగా యాష్ అందిస్తున్న ఎన్టీపీసీ యాజమాన్యానికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సిద్దయ్య, కొండయ్య, లక్ష్మన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేది బిజెపి పార్టీ ...

## • భూ కబ్జాలు చేసేది బిఆర్ఎస్ పార్టీ • అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించేది కాంగ్రెస్ పార్టీ • విద్య నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించే నరేందర్ రెడ్డికే మా మద్దతు

**జమ్మికుంట ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** దేశాన్ని అదాని ,అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి చోద్యం చూస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని ,తెలంగాణ రాష్ట్రంలో భూకబ్జాలకు పాల్పడుతూ కోట్లాది విలువైన భూములను కబ్జా పెట్టేది బిఆర్ఎస్ పార్టీ అని ,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ప్రభుత్వ పథకాల ద్వారా సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ జన సమితి నాయకులు పట్టభద్రులకు పిలుపునిచ్చారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల స్రవంతి తో కలిసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జమ్మికుంట తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు కార్పొరేట్ విద్యతో తల్లిదండ్రులను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలనే దృఢ సంకల్పంతో సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన నరేందర్ రెడ్డి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థిని,విద్యార్థులకు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోనే ముఖ్యమైన వైద్య విద్యలో ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణిలో నిలబెట్టడానికి తన వంతు కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగా భావించి శ్రమించిన నరేందర్ ని ఎమ్మెల్సీగా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులను సాధిస్తారని గణేష్ సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అనునిత్యం పాటుపడే నరేందర్ రెడ్డికి పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నరేందర్ రెడ్డిని శాసనమండలికి పంపించి నట్లయితే పట్టభద్రుల హక్కుల కోసం వినలేని కృషి సలుపుతారని మోరే గణేష్ ఈ సమావేశం ద్వారా పట్టభద్రులకు హామీ ఇచ్చారు. నరేందర్ రెడ్డి గెలుపు ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన మొదలైన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆల్ ఫోర్స్ నరేందర్ ని గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనను మరింత ముందుకు తీసుకుపోవాలని ఆయన పట్టపద్రులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, యువజన సమితి జిల్లా అధ్యక్షులు కర్రే సతీష్ యాదవ్, యువజన సమితి నాయకులు పల్లెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవుడుకి ముడుపు కట్టిన అభిమాని..

## - అభిమాని మొక్కును తీర్చుకున్న ఎంపి గడ్డం వంశీ క్రిష్ణ



**ధర్మారం ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో పర్యటించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందాలని కోరుకున్న ఎంపీ వంశీకృష్ణ అభిమాని బొమ్మగాని నర్సింగం మొక్కును తీర్చుకున్న ఎంపి గడ్డం వంశి కృష్ణ గత ఎన్నికల్లో దేవుడుకి ముడుపు కట్టిన అభిమాని.. వంశి క్రిష్ణ గెలిస్తే 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లిస్తామని మొక్కులు ప్రత్యేక పూజలు చేసి ముడుపు విప్పి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్న ఎంపీ వంశీకృష్ణ అనంతరం శాలువాతో సత్కరించిన ఆలయ అర్చకులు. తర్వాత ధర్మారం మండలం నంది మేడారం లో అమరేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# నిరుపేద యువతి వివాహానికి మాజీ ఎంపీపీ వెంకట రమణారెడ్డి చేయూత



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గొల్లపల్లిలోని నిరుపేద పారిశుధ్య కార్మికురాలు మంద బాలలక్ష్మి కూతురు మంద అనూష వివాహానికి మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణ రెడ్డి చీర, పది వేల రూపాయలను ఏర్పాటు చేయగా సహాయాన్ని శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా అనూషకు వెంకటరమణ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..... నిరుపేద కుటుంబానికి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండడంతో వివాహానికి చీర 10,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించడం వెంకటరమణా రెడ్డి ఉదార స్వభావానికి నిదర్శనమని ఎమ్మెల్యే కవ్వంపల్లి కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మంద రాములు, లింగయ్య, కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ కడగండ్ల తిరుపతి అడ్వకేట్, రాజయ్య, శీను, శంకర్, చంద్రయ్య, సుమన్, మహేష్, కిష్టస్వామి మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి ఆత్మహత్య



**ముత్తారం.ఫిబ్రవరి.22.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలోని రత్న రాజయ్య(48) అనే వృద్దుడు శనివారం మధ్యం మత్తులో తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రాజయ్య-నర్సమ్మ దంపతులు ఓడేడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు.వీరికి ఇద్దరు సంతానం కాగా కూతురుకి వివాహం జరిగింది.కుమారుడు కూలీ పనులు చేస్తుంటాడు రాజయ్య తరుచూ మద్యం తాగి ఇంట్లో గొడవలు చేస్తూ తన తల్లిని వేదిస్తున్నాడని దీంతో కుటుంబ సభ్యులు రాజయ్యని మద్యం తాగవద్దు అని మందలించడంతో రాజయ్య శనివారం కుటుంబసభ్యులు కూలీ పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో తెలియని మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కూలీ పనులు ముగించుకొని ఇంటికి వచ్చి చూడగా తన తండ్రి కింద పడి ఉండడంతో వెంటనే ముత్తారంలోని ప్రాథమిక ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుడు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించాడు. మృతుడి కుమారుడు సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి నరేష్ తెలిపాడు.

# చందమామలాంటి మచ్చలేని అందం మీసొంతం కావాలంటే ఉల్లి రసం ఇలా వాడండి..

జుట్టు ఆరోగ్యంగా పెరిగేందుకు చాలా మంది ఉల్లిపాయల రసాన్ని ఉపయోగిస్తారు. అయితే ఇది జుట్టుకే కాదు చర్మానికి కూడా మేలు చేస్తుంది. చర్మంపై ఏర్పడిన మచ్చలను తొలగించడంలో ఉల్లిపాయ ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ముఖంపై ఎర్రటి మచ్చల సమస్యతో బాధపడుతున్నారు. ఇది ముఖం అందాన్ని తగ్గిస్తుంది. చర్మంపై ఈ మచ్చలను తొలగించడం అంత సులభం కాదు. కానీ ఉల్లిపాయ ఆ పనిని సులభతరం చేస్తుంది. అయితే దీనికి ముందు, అసలు ఇలా ఎందుకు జరుగుతుందో మీరు తెలుసుకోవాలి? ముఖంపై ఎర్రటి మచ్చలు ఏర్పడటానికి అసలు కారణం చర్మంలో మెలనిన్ స్థాయి పెరుగుదల. శరీరంలో మెలనిన్ స్థాయిలు పెరిగడం వల్ల ఇలా జరుగుతుంది. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసాన్ని క్రమం తప్పకుండా ఉపయోగించవచ్చు. ఉల్లిపాయ రసంలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ పిగ్మెంటేషన్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. మచ్చలను తొలగించడానికి ముందుగా.. 1 నుంచి 2 చెంచాల ఉల్లిపాయ రసాన్ని తీసుకోవాలి. కాటన్ సహాయంతో ఉల్లిరసాన్ని చర్మంపై ఎర్రగా ఉన్న ప్రదేశంలో అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయాలి. సుమారు 10 నిమిషాల పాటు మసాజ్ చేసిన తర్వాత ముఖం కడుక్కోవాలి. ఇలా రోజూ చేయడం వల్ల మచ్చల సమస్య నుంచి బయటపడవచ్చు. మచ్చలను తొలగించడానికి ఉల్లిపాయ రసంతోపాటు తేనెను కూడా ఉపయోగించవచ్చు. తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది ముఖంపై మచ్చలను సులువుగా తగ్గిస్తుంది. 1 టీస్పూన్ ఉల్లిపాయ రసంలో కొద్దిగా తేనె కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి 10 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత నీళ్లతో ముఖాన్ని శుభ్రంగా కడిగేసుకుంటే సరి.

# చేపల చెరువులకు డి ఎల్ సి ఇవ్వాలి

## • అనుమతుల కోసం దరఖాస్తుదారుల నిరీక్షణ

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి పెద్దపల్లి జిల్లాలో మంచినీటి చెరువుల నిర్వహణ నిమిత్తం డి ఎల్ సి ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం దురదృష్టకరమని పలువురు మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వనరులు సమృద్ధిగా ఉన్న జిల్లాలో గత ప్రభుత్వం పొలాలకు బదులు చేపల చెరువులు తవ్వుకోవడానికి ప్రోత్సహించిన విషయం తెలిసిందే. కానీ మత్స్యశాఖ అధికారులు తమ నిర్లక్ష్యంతో ఇప్పటివరకు ఒక్కరికి కూడా డి ఎల్ సీ ఇవ్వకుండా ఎన్ ఎఫ్ డి బీ ద్వారా రావలసిన సబ్సిడీలు వర్తించక నిధులు వాపసు వెళ్లాయి. మంచినీటి చెరువులకు రైతుబంధు ఇప్పటివరకు వచ్చినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు భరోసాను ఆపివేశారు. మత్స్యశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో సుమారు 40 నుండి 60 మంది చేపల చెరువులు తవ్వుకొని డి ఎల్ సి ఇవ్వకపోవడంతో సబ్సిడీలు రాక అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా మొత్తంలో నూతన మంచినీటి చేపల చెరువుల అనుమతి కొరకై 43 మంది రైతులు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు



చేసుకున్నారు. వీరి చేపల చెరువుల అనుమతి కొరకై 140/సి/2020 25.05.2021 ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో డి ఎల్ సి ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో జిల్లా వ్యవసాయ, నీటిపారుదల, జిల్లా భూగర్భ జల శాఖ, జిల్లా మత్స్యశాఖ అధికారి సభ్యులుగా ఉన్నారు. నీటి పారుదల శాఖ, భూగర్భజల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు నూతన మంచినీటి చేపల చెరువుల యొక్క అనుమతి కొరకు కావలసిన ఎటువంటి సర్టిఫికెట్ సమర్పించబడలేని కారణంగా 43 మంది రైతుల నూతన మంచినీటి చేపల చెరువుల అనుమతి కొరకై కావలసిన డి ఎల్ సి సర్టిఫికెట్లు ఎవరికి కూడా జారీ చేయలేదు. పక్కనే ఉన్న మంచిర్యాల జిల్లా నీటి వనరులు సక్రమంగా లేకపోయినా చేపల చెరువుల నిర్మాణం కోసం రెండు విడతల్లో 149 దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. రెండు విడుతలలో మొత్తం 53 దరఖాస్తులు తిరస్కరించారు. 33 మంది అర్హులై ఉన్నప్పటికీ చేపల చెరువుల నిర్మాణం చేయనందున తిరస్కరించడం జరిగింది. ఇవే కాకుండా ఎనిమిది మంది లబ్ధిదారుల ప్రతిపాదనలు డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కు పంపారు. 47 చేపల చెరువుల నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ పద్ధతిని చూస్తే పెద్దపెల్లి జిల్లాలో చేపల చెరువుల నిర్మాణాలు చేయవద్దని ఏమైనా నిబంధనలు ఉన్నాయా అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంతలా నిర్లక్ష్యంగా వ్యవహరించిన మత్స్యశాఖ అధికారులు డి ఎల్ సి లు ఇవ్వకపోవడం గల కారణాలను ప్రజలకు తెలియజేయాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించాలని చేపల చెరువుల డి ఎల్ సి ల కోసం అప్లికేషన్లు సమర్పించిన లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

# మాదిగ హక్కుల దండోరా పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** ఈనెల 27, 28న నాగార్జునసాగర్ లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్ హెచ్ డి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ మాదిగ, హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పాత మార్కెట్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య అయినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటాలు చేయడమే సరైన మార్గమని భావించి 30 ఏళ్ల క్రితమే మాదిగ జాతి అస్తిత్వం హక్కుల కోసం దండోరా ఉద్యమాలు చురకైన నాయకత్వం పోషించడం జరిగింది. తద అనంతరం అంశాలపరమైన భేదాభిప్రాయాల కారణంగా నూతన జెండా అజెండాలతో నిర్మాణాత్మక



లక్ష్యాలతో 2021 సంవత్సరంలో ఫిబ్రవరి 27న మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని స్థాపించుకున్నాం. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తూ ఉన్నాం అని అన్నారు. వెనుకబాటుతనం జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 11% రిజర్వేషన్ కల్పించాలి, హైదరాబాదులో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్ మరియు భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితుల్లో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలి అని పలు డిమాండ్లు లేవనెత్తారు. వీరికి జమ్మికుంట మినీ లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తి కారుల సంక్షేమ సంఘం వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, అంజి స్వామి దాసు, మోతే స్వామి, ఇమ్మడి రాజు, కొమురయ్య, శ్రీనివాస్ లింగయ్య పి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్కారంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

**• పేదవారి కోసం 220 రూపాయలకే ఉచిత కంటి ఆపరేషన్ • క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి**

**ముత్తారం.ఫిబ్రవరి.22.(ది క్రైమ్ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి సహకారంతో తేది.24-02-2025 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు లక్కారం గ్రామ పంచాయతీ భవనం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకువెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును. అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్ కి 15 నుండి



20వేల రూపాయలు ఖర్చు అవుతుంది కానీ పేదవారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. కావున ముత్తారం మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్ ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు మరియు రక్త పరీక్షల నిమిత్తము 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు అబ్బూ కేశవ రెడ్డి 9849885837, గంట వెంకటరమణ రెడ్డి 9849655990 లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ,క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, ఉపాధ్యక్షులు కదార కళాధర్ రెడ్డి, శ్రీధర్ ,గ్రామ కార్యదర్శి దిలీప్ , క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, తాళ్లపల్లి చంద్రమౌళి, మద శ్రీకాంత్ పాల్గొన్నారు.

# 15.904 కేజీల గంజాయి పట్టివేత

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** విక్రయించేందుకు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి తీసుకు వస్తున్న 15.904 కేజీల గంజాయిని రామగుండం పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటకు చెందిన ఓ వ్యక్తి వైజాగ్ నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడనే సమాచారం మేరకు రామగుండం ఎస్ఐ సంధ్య రాణి తన సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో రామగుండం రైల్వేస్టేషన్‌లో పోలీసులను చూసి అనుమానస్పదంగా ఓ వ్యక్తి లగేజీ బ్యాగులతో నడుచుకుంటూ వేగంగా వెళ్తుడటంతో అనుమానం వచ్చి బ్యాగులను సోదా చేయడంతో అందులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, శామీర్ పేట మండల పరిధిలోని అతిరాజ్ పల్లి గ్రామానికి చెందిన తీగుళ్ల రామకృష్ణగా తెలుసుకొని, రెండు లగేజీ బ్యాగులలో గంజాయితో ఎవరికీ అనుమానం రాకుండా వైజాగ్ నుండి ఏపీ ఎక్స్ ప్రెస్ రైలులో దిగినట్లు తెలిపాడని, రెండు బ్యాగులలో 15.904 కేజీల గంజాయి లభ్యమైనట్లు దాని విలువ రూ. 7,95,200 ఉంటుందని తెలిపారు. రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్‌కి ఎస్ఐగా సమాచారం అందించి, గంజాయిని సీజ్ చేసి, తీగుళ్ల రామకృష్ణపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా గంజాయి రవాణా, విక్రయాలతోపాటు ఎంతమంది సరఫరా చేస్తున్నారనే విషయాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. గంజాయిని పట్టుకున్న రామగుండం



## పేదింటి అమ్మాయి పెళ్లికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆర్థిక సహాయం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** రామగిరి మండలం బేగంపేట కు చెందిన భద్రయ్య కూతురు వివాహానికి మండల విశ్వబ్రాహ్మణ ఐక్యసంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం అందించారు. రత్నాపూర్ సంఘం నుండి 50కేజీల బియ్యం, లద్నాపూర్ సంఘం నుండి 15 కేజీల నూనె, నాగేపల్లి సంఘం నుండి 500 రూపాయలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కవరం శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి లక్కపురం శ్రీనివాస్ చారి, కోశాధికారి లెక్క పురం రమేష్, రత్నాపూర్ సంఘం అధ్యక్షులు కలికోట జనార్ధన్ చారి, ప్రధాన కార్యదర్శి కలికోట భూమయ్య చారి, కోశాధికారి రామగిరి రాజు, ముఖ్య సలహాదారుడు కలికోట బ్రహ్మం చారి, తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల వసూళ్లలో రాష్ట్ర స్థాయి మొదటి స్థానంలో నిలుపుదాము

**- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్**




**జమ్మికుంట ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచేందుకు సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మున్సిపల్ కమిషనర్ ముహమ్మద్ అయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శని వారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో ఆస్తి పన్ను వసూళ్లలో



స్వయంగా మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నామని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు.డిమాండ్ 315.38 లక్షలు, వసులు 270.07 లక్షలు , 85.63% ఈరోజు వరకు వసులు ఆయనవి. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్లకు సహకరిస్తున్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పాలక వర్గానికి, మున్సిపల్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వాణి, ప్రదీప్, వార్డు ఆఫీసర్లు, , బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఓయూ జేఏసి మద్దతు

**- బిసి అభ్యర్థి కొమురయ్య విజయం ఖాయం**
**- ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థిని నిలబెట్టిన బిజెపికి ప్రతీ ఒక్కరు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఉస్మానియ యూనివర్సిటీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరాం పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరాం మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి బేషరతుగా మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బిజెపి బిసి అభ్యర్థి మల్క కొమురయ్యను గెలిపించడం ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులు చాలాకాలంగా ఎదురుకొంటున్న జీఓ 317, భార్యాభర్తల మ్యూచువల్ బదిలీ సమస్యలు, గురుకుల టీచర్లను బోధనేతర బాద్యతల నుండి తప్పించడం, రాత్రివేళల్లో విధులు లేకుండా చేయడం వంటి సమస్యల పరిష్కారం సాధ్యపడుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పార్టీలకతీతంగా బిజెపి బలపరిచిన బీసీ అభ్యర్థి కొమురయ్యను గెలిపించి ఉపాధ్యాయుల సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రేమ్ కుమార్, తిరుపతి, సాయి, శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించండి

- పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తుద్ధితో పనిచేస్తుంది.
- ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే, బీజేపీ ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుంది.
- నరేందర్ రెడ్డి గెలుపు సామాన్యుని గెలుపు. • త్వరలో హుజురాబాద్‌కు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల.
- అవాస్తవాలు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంలో బీజేపీ టాప్. • గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, ప్రణవ్..

**హుజురాబాద్ ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు సామాన్య మానవుని విజయమని, తప్పుడు ప్రచారాలు సోషల్ మీడియాలో చేయడంలో బీజేపీ టాప్ లో ఉందని, విజయపథంలో ముందున్నం కాబట్టే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.పదేళ్ల బీజేపీ,బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని, 2014 ఎన్నికల సమయంలో యాడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బీజేపీ మోడీ ప్రభుత్వం 11ఏళ్లలో 2లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన యాడాదిలో 55,000 వేల ఉద్యోగాలు ఇచ్చామని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా




ఇవ్వలేదని,గతంలో ఉద్యోగుల జీతాల విషయంలో అవస్థలు పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి తారీఖున జీతాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ అభివృద్ధి చేస్తే, బీజేపి వాటిని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని, బీజేపి పార్టీ తెలంగాణకు బడ్జెట్ లో అన్యాయం చేసిందనీ 8 మంది ఎంపీలు ఉన్నా బడ్జెట్ లో నిధులు కేటాయించలేదని, బీజేపి, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్నాయని అన్నారు. ఫీజ్ రెంబర్స్మెంట్ ద్వారా అనేక మంది పట్టభద్రులుగా మారారని గుర్తు చేశారు. ట్యూషన్ చెప్పుకునే సాధారణ స్థాయి నుండి విద్యావేత్తగా ఎదిగిన నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వాలని, పట్టభద్రుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా, శాసన మండలిలో బలంగా కొట్లాడతరని అన్నారు.ఎమ్మెల్సీ గా గెలిచిన జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ భవన్ నిర్మిస్తానని తెలిపారు. త్వరలో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని అన్నారు. రానున్న మూడు నెలల్లో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15.904 కేజీల గంజాయి పట్టివేత

15.904 కేజీల గంజాయి పట్టివేత

**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** విక్రయించేందుకు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి తీసుకు వస్తున్న 15.904 కేజీల గంజాయిని రామగుండం పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటకు చెందిన ఓ వ్యక్తి వైజాగ్ నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడనే సమాచారం మేరకు రామగుండం ఎస్ఐ సంధ్య రాణి తన సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో రామగుండం రైల్వేస్టేషన్‌లో పోలీసులను చూసి అనుమానస్పదంగా ఓ వ్యక్తి లగేజీ బ్యాగులతో నడుచుకుంటూ వేగంగా వెళ్తుడటంతో అనుమానం వచ్చి బ్యాగులను సోదా చేయడంతో అందులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, శామీర్ పేట మండల పరిధిలోని అతిరాజ్ పల్లి గ్రామానికి చెందిన తీగుళ్ల రామకృష్ణగా తెలుసుకొని, రెండు లగేజీ బ్యాగులలో గంజాయితో ఎవరికీ అనుమానం రాకుండా వైజాగ్ నుండి ఏపీ ఎక్స్ ప్రెస్ రైలులో దిగినట్లు తెలిపాడని, రెండు బ్యాగులలో



15.904 కేజీల గంజాయి లభ్యమైనట్లు దాని విలువ రూ. 7,95,200 ఉంటుందని తెలిపారు. రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్‌కి ఎస్ఐగా సమాచారం అందించి, గంజాయిని సీజ్ చేసి, తీగుళ్ల రామకృష్ణపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా గంజాయి రవాణా, విక్రయాలతోపాటు ఎంతమంది సరఫరా చేస్తున్నారనే విషయాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. గంజాయిని పట్టుకున్న రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, పోలీసు సిబ్బంది సంపత్, నరేష్, బాణయ్యలను రామగుండం సిపి ఎం.శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్‌లు అభినందించారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణానికి చెందిన ఇజ్జగిరి కిష్టయ్య లో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కిష్టయ్య మరణించగ అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమాలు చేసుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

## ఫ్రీ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, శ్రీ పి. నారాయణ బాబు**



**భూపాలపల్లి, ఫిబ్రవరి - 22:(ది క్రైమ్ న్యూస్):** మార్చి 08 న జరిగబోయే జాతీయ లోక్ అదాలత్ కంటే ముందు ఈనెల 26 నుండి మర్చి 07 వరకు ప్రీ లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులు రాజి మార్గంలో కేసులు పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, గౌరవనీయులు శ్రీ పి. నారాయణ బాబు గారు తెలిపారు. రాజి మార్గంలో పెద్దఎత్తున కేసులు పరిష్కారం చేసే ఉద్దేశంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో లోక్ అదాలత్ లు నిర్వహించడం జరుగుతుందని గౌరవనీయులు జడ్జి గారు తెలిపారు. రాజి పడదగిన అన్ని సివిల్, క్రిమినల్, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్థి తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులు పరిష్కరించబడతాయని వారు అన్నారు. క్షణిక ఆవేశాలకు పోయి, పగలు, పంతాలు పెంచుకొని కేసుల్లో ఇరికితే, పోలీస్ స్టేషన్లు కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని, విలువైన సమయం, మనశాంతి మరియు డబ్బు కోల్పోవాల్సి వస్తుందని జడ్జి గారు అన్నారు. రాజి మార్గమే రాజా మార్గమని, సోదరభావంతో స్నేహపూర్వక వాతారణం లో ప్రజలు జీవించాలని వారు సూచించారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జోరు అందుకున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి22, (ది క్రైమ్ న్యూస్):** మానకొండూర్ మండలం పచ్చునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి మద్దతుగా పట్టబద్రులందరిని కలిసి కాంగ్రెస్ అభ్యర్థి కి మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి గెలిపించి శాసనమండలిలో మన సత్తా చాటలని యువజన కాంగ్రెస్ ఆధ్యర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అట్లా అనిల్, మానకొండూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కోంద్ర సురేష్, నాయకులు సీత నాగరాజు, కనకం రాకేష్ అరెల్లి సాయి, నేలవేణి లౌకిక్,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దాత చేతుల మీదుగా కూలింగ్ యూనిట్‌ను ప్రారంభించిన దాసరి



**ఓదెల ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గూడెం గ్రామంలో ఉన్న బాల వికాస వాటర్ ప్లాంట్ లో ప్రజల సౌకర్యం కోసం దాత సహకారంతో అదనంగా ఏర్పాటు చేసిన కూలింగ్ యూనిట్‌ను ఈరోజు పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి దాత శ్రీమతి బండారి ప్రమీల చేతుల మీదుగా ప్రారంభించారు. రానున్న ఎండా కాలాన్ని మరియు ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని తన భర్త అయిన కీర్తిశేషులు శ్రీ బండారి మల్లేశం గారి జ్ఞాపకార్థం ఈ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. గొప్ప మనసుతో లక్ష రూపాయలు విరాళం ఇచ్చిన దాత బండారి ప్రమీలను దాసరి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి , గూడెం మాజీ సర్పంచ్ ఉప్పమల్ల చంద్రమౌళి , గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల శ్రీనివాస్ , రైతు సమన్వయ సమితి కన్వీనర్ రేగుల సంపత్ , మాజీ వార్డ్ మెంబర్ బుడిగే సమ్మయ్య, వీర ముష్టి సుదర్శన్, రాజ్ కుమార్, చింతనిప్పుల స్వామి, ఇటికాల కుశలయ్య, రమణ బాబు, మహేష్, రఘుపతి, మదనయ్య, బండారి రాములు, రాంరెడ్డి, మల్లారెడ్డి, బండి కుమార్, మోత్కూరి రాజు, బుడిగె బీరయ్య,చిట్ల గణేష్, కొలకాని నరేష్, మాజీ సర్పంచ్ ఉప్పమల్ల లక్ష్మి, స్వరూప, అనిత తదితరులు పాల్గొన్నారు.

## కాక అభిమానికి ఎంపీ వంశీకృష్ణ పరామర్శ

**ధర్మారం ఫిబ్రవరి 22 (ది క్రైమ్ న్యూస్):** కాక అభిమాని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాడే సూర్య నారాయణను పెద్దపల్లి ఎంపి గడ్డం వంశి క్రిష్ణ పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్ ప్రమాదంలో చెయ్యికి గాయం అయ్యి ఆపరేషన్ కావడంతో కాక అభిమాని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ నివాసంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు.



# అభ్యర్థుల్లో పనిచేసే సత్తా ఎవరికుందో
# పట్టభద్రులు భేరీజు వేసుకోవాలి

**• ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**



**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బింపెల్లి రాఘవరెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...... ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం పట్టభద్రులపై ఉందని సూచించారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల్లో సేవ చేసే గుణం, పనిచేసి సత్తా ఎవరికుందో పట్టభద్రులు బేరీజు వేసుకోవాలని, ఓటు వేసే విషయంలో విజ్ఞతను ప్రదర్శించాలని పట్టభద్రులను కోరారు. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన నరేందర్ రెడ్డి అధ్యాపక వృత్తి చేపట్టి విద్యాసంస్థల అధిపతి వరకు ఎదిగి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నారని, తన విద్యాసంస్థల్లో 5వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు.వృత్తిపట్ల నరేందర్ రెడ్డికి ఎంత అంకితభావం ఉందో పట్టభద్రుల సమస్యల పరిష్కరించే విషయంలోనూ అంతే నిబద్ధతను ప్రదర్శిస్తారన్నారు. కులం,మతం ముసుగులోపడి మోసపోవద్దని పట్టభద్రులకు హితవు పలికారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై ప్రత్యర్థులు పనిగట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలు,రైతు రుణమాఫీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. స్థానికుడు, మనకు అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో



పార్టీ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, నాయకులు అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకట్, ఎలగందుల ప్రసాద్, చిట్టి ఆనంద రెడ్డి, కడగండ్ల తిరుపతి, అంతగిరి బాల పోచయ్య పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, క్లష్టర్, బూత్ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణను గెలిపించండి

**• గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) అధ్యక్షుడు అమరగాని నరసయ్య గౌడ్ కోరారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా౹౹ ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ అసిస్టెంటు ప్రొఫెసర్ గా వివిధ స్థాయిలో భోదన చేసిన అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, నిరుద్యోగ యూవతీ యువకులకు ఉద్యోగరంగాలలో స్థిరపడటానికి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు వారిని విజ్ఞాన వంతులను చేయుటకు వివిధ మార్గాలలో కృషి చేశారన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యాబోధనతో పాటు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారని, స్వయంగా పరిశోధ నాత్మకమైనటువంటి పుస్తకాలను రచించి ప్రచురించినారని, పేద విద్యార్థినులను గుర్తించి వారికి విద్యాపరంగా ఆర్థిక సహాయం చేసారని. కరోన సమయంలో కరీంనగర్ మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లి, తండ్రులను కోల్పోయి . అనాథలైన ఇద్దరు బాలికలకు తన వంతుగా సహాయంగా సన్నిహిత మిత్రుల ద్వారా విరాళాలు సేకరించి రూ. 3 లక్షల పై చిలుకు ఆర్థిక సహాయం అందించినారని బడుగు బలహీన వర్గాల నుండి మేధావిగా ఎదిగినటువంటి బీసీ గౌడ ముద్దుబిడ్డ డా౹౹ ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ కు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్నాడని, డా౹౹ పులి ప్రస్నన్న హరిక్రిష్ణ ఆశయాలను సిద్ధాంతాలు, సేవగుణములను లన్నింటిని పరిగణలోనికి తీసుకుని చట్ట సభలలో మాట్లాడే విషయ పరిజ్ఞానం, భాషపై పట్టు కలిగి ధైర్యమున్న వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గోపా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పరకాల మురళి గౌడ్, కార్యదర్శులు దూలం అంజయ్య గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కుక్కీస దేవేంద్ర గౌడ్ లు పాల్గొన్నారు.




# నిన్ను గెలిపించే ఒర్రుతార్రు రైతులు...
## ఇగ నీ అభ్యర్థిని గెలిపించి సావుమన్నవా నిరుద్యోగుల....?
## - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులపై శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.....ఏ కరువుపోయి రైతుల ఆత్మాహత్యలు ఆగాలని తెలంగాణ సాధించుకున్నామో రాష్ట్రం ఏర్పడాక పది సంవత్సరాల కాలంలో దేశానికే రైతు వ్యవస్థను ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో ప్రస్థుత పరిస్థితిని చూస్తే గ్రామాల్లో రైతులు ఘోసలు పడుతూ పదేళ్ళ క్రితం యూరియా బస్తాల కోసం 24 గంటలు క్యూ లైన్లో వేచివున్న పరిస్థితి ప్రస్థుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొందన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలో రైతులు యూరియాకోసం ఇబ్బందిపడింది చూడలేదని కాని రైతు ప్రభుత్వమని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల ఆక్రందనలు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. మానకొండూర్ నియోజక వర్గంలోని 146 గ్రామాల్లోని రైతులు ఎరువులకోసం క్యూలైన్లలో వేచిచూసే పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ ను గెలిపిస్తే ఈ పరిస్థితి వస్తుందనుకోలేదని రైతులు అనుకుం టున్నారన్నారు. సొసైటీ సిబ్బందిని బెదిరిస్తూ యూరియా బస్తాలను కాంగ్రెస్ నాయకులు చెప్పిన విదంగానే ఇస్తూ అరకొరగా వచ్చే యూరియా బస్తాలు రైతులకు అందించక రైతులను ఆత్మాహత్యలవైపు తీసుకెళ్ళడమే ఇందిరమ్మ



రాజ్యమా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాని ప్రశ్నించారు.కాళేశ్వరం నీళ్ళను రిజర్వాయర్లు, కాలువల ద్వారా మానకొండూర్ నియోజకవర్గంలోని రైతులకు మూడు పంటలకు సరిపడా అందిస్తే నీళ్ళివ్వకుండా పంటలను ప్రాజెక్టులను ఎండగడుతూ ఎమ్మెల్యే మాత్రం ఇసుకపంటను తీస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎంతమంది రైతులు పంట సాగుచేస్తున్నారో స్థానిక ఎమ్మెల్యేకు అవగాహన ఉందాని ప్రశ్నిస్తూ సంభందిత అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతు సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈమద్య నీళ్ళ సమస్యపై రైతులు ప్రశ్నిస్తే నాకేమైన్న ఓటు వేశారా అంటూ రైతులను ఎమ్మెల్యే అనడం ఎంత వరకు న్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు. నరేందర్ రెడ్డి పైసలున్న మహారాజని అతనికి ఎవరైనా పనిచేస్తారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని ఉన్న ప్రేమ రైతులపై ఎందుకు లేదని ప్రశ్నిస్తూ....నిన్ను గెలిపించే రైతులు ఒర్రుతున్నారని ఇగ నీ అభ్యర్థిని గెలిపించి నిరుద్యోగుల సావమన్నావా అంటూ మండిపడ్డారు. పేపర్లలో వచ్చిన వార్తలకు బిఆర్ఎస్ నాయకులపై కేసులతో ఎమ్మెల్యే ఇబ్బందులకు గురిచేస్తున్నాడని నీ బెదిరింపులకు ఎవరు భయపడరని కమీషన్లపై ఉన్న ఆలోచన కాలువలపై పెట్టి రైతులను ఆదుకోవాలని లేదంటే బాదిత రైతులను ఏకంచేసి మంత్రి పొంగులేటి వద్దకు తామే సమస్యను తీసుకెళ్తామని రైతులు ఆందోళన చెందవద్దని కోరారు.తెలుగు బాషా దినోత్సవం రోజున మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ని సన్యాసి అంటూ అసభ్యకరమైన పదాలను వాడాడని బాధ్యతగల హోదాలో ఇలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేంతవరకు స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ఆలోచన కనవడుతలేదని ఇండ్లు కట్టడు ఎన్నికలు పెట్టడంటూ ఎద్దేవాచేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లోపే రైతు హామీలన్ని పూర్తి చేయాలని లేదంటే మానకొండూర్ నియోజకవర్గ రైతులను ఏకంచేసి నీ పతనానికి తొలి అడుగు వేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్, రావుల రమేష్, శాతరాజు యాదగిరి, రంజిత్ రావు, శ్రీనివాస్, ఎలా శేఖర్ బాబు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు చైర్మన్‌ను నియమించాలి
## - భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చిలువేరు స్వామి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు చైర్మన్ ను నియమించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సంక్షేమ బోర్డుకు చైర్మన్ గా కార్మికునికి అవకాశం ఇవ్వాలన్నారు. సెస్ ద్వారా సంక్షేమ బోర్డుకు వేల కోట్ల ఆదాయం వస్తున్న చైర్మన్ లేకపోవడం వల్ల కోట్ల రూపాయలు ములుగుతున్నాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా కూడా చైర్మన్ ను నియమించకపోవడం కార్మికులకు శాపంగా మారిందన్నారు. సంక్షేమ పథకాలు నిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయిలో అందడం లేదన్నారు. ఇన్సూరెన్స్, మ్యారేజ్ గిఫ్ట్, మిటర్నటీ, క్లెయిమ్స్ కార్మికులకు సంవత్సరం గడిచినా కూడా అందడం లేదన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రెస్ మీట్ లో మాట్లాడటం శుభ పరిణామం అన్నారు. కానీ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి పరిష్కరించే విధంగా మంత్రి చొరవ తీసుకోవాలన్నారు. కార్మిక సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన ప్రైవేట్ ఓబి కాంటాక్ట్ కార్మికులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** రామగుండం డివిజన్ లోని ప్రైవేట్ ఓబీ కంపెనీలో పనిచేసే ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులు ప్రవేట్ ఓబి కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి జీతాల పెంపుదలకు కృషి చేసినందుకు శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీకి విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓసిపి-1 హె డి, ఓసిపి-3 సీ-5, ఓసిపి-3 వీ-9 ఓబి కాంట్రాక్ట్ వోల్వో డ్రైవర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను సవరించాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్మిక కర్షకులపై ప్రభావం అనే అంశంపై మంథని మునిసిపాలిటీ ఆవరణంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో కార్మిక కర్షకులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. కార్మికుల కలిసవేతనాల ఊసే లేదని రైతులకు కనీసం మద్దతు ధర చట్టం గురించి ప్రస్తావించలేదని వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలనే డిమాండ్ ను పక్కన పెట్టి కార్మిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని వ్యవసాయ కూలీల బతుకులను కూని చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రా పెల్లి తిరుపతి, సీఐటీయూ నాయకులు రాజు, రైతు సంఘం నాయకులు ఆకుల శ్రీనివాస్, నాయకులు మంథని కిష్టయ్య, మల్లేష్, చెందు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టబద్రులు బిజెపి అభ్యర్థి చిన్నమల్లై అంజిరెడ్డిని గెలిపించండి
## - జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి



**భూపాలపల్లి, కాటారం, ఫిబ్రవరి -22:(ది క్రైమ్ న్యూస్):** ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- మెదక్ -నిజామాబాద్ గ్రాడ్యుయేట్ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ అంజిరెడ్డి చిన్న మైల్ గారికి మీ మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శాసనమండలి లో ప్రశ్నించే గొంతును బలపరచండని జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని గారపల్లి కాటారం పలు పాఠశాలలో మరియు పట్టుభద్రుల ఇంటికెళ్లి ఉద్యోగులకు నిరుద్యోగులకు గ్రాడ్యుయేట్లకు భారతీయ జనతా పార్టీచేస్తున్న పోరాటం గురించి వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ బండ మల్లారెడ్డి మండల మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం మండల పచ్చీస్ ప్రభారీలు మంత్రి సునీల్ బొంతల రవి ఇంజపురి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పట్టుభద్రుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి - పట్టబద్దుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 22:** పట్టభద్రుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని త్వరలోనే వారి సమస్యలకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం చొరవ చూపిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల పట్టపదుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా శనివారం రోజున రామగిరి మండలం సెంటనరీ కాలనీ శ్రీపాద భవన్ (ఐఎన్టీయూసీ) లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు, పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు.రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం చేస్తుందన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర లోపే 55 వేల పైక ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని నిరుద్యోగుల నైపుణ్యాన్ని పెంచే విధంగా యంగ్ ఇండియా సిల్క్ యూనివర్సిటీ ప్రారంభించామని, మేనిఫెస్టోలో చెప్పిన విధంగా డిఎస్సి నిర్వహించి నియామకాలు చేపట్టడం జరుగుతుందని ఆయన వివరించారు. మంథని నియోజకవర్గంలో ని విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే కాక ఎంతో మంది నిరుపేద విద్యార్థుల చదువులకు సహాయపడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులంతా అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచించారు. ఈ సందర్భంగా పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ యూనియన్ ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ముత్తారం మండలం మాజీ జెడ్పిటిసి మైదం భారతి-వరప్రసాద్, రామగిరి మండల మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క- కొమురయ్య గౌడ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న, నాగేపెల్లి మాజీ సర్పంచ్ ఎల్లే రామ్మూర్తి, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, నాగేపల్లి మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య, సెంటనరి కాలనీ మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండెపోషం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక సారయ్య, తులసిరాం, మడ్డి తిరుపతి, ఆరెల్లి మహేష్ గౌడ్, బంకు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆ బ్యాంకుల్లో లోన్లు తీసుకున్న వారికి షాక్!



మరింత భారం కానున్న ఈఎంఐ.. పూర్తి వివరాలు.. మన దేశంలో వివిధ రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. బ్యాంకులు ఈ మేరకు తమ రేట్లను సవరించాయి. దేశంలోని ప్రముఖ బ్యాంకులు అయిన బ్యాంక్ ఆఫ్ బరోడా, యూకో బ్యాక్, కెనరా బ్యాంక్ వంటివి ఇప్పటికే తమ బ్యాంకుల్లో మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు(ఎంసీఎల్ఆర్)ను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఆగస్టు 12 నుంచి ఈ సవరించిన రేట్లు అమలులోకి వచ్చాయి. ఇప్పటికే ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ)తో పాటు పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ఎంసీఎల్ఆర్ ను పెంచాయి. ఈ క్రమంలో రుణ గ్రహీతలపై భారం ఎలా ఉంటుంది? ఏ బ్యాంకు ఎంత మేర ఎంసీఎల్ఆర్‌ను పెంచింది? తెలుసుకుందాం రండి.. కారణం ఇదే.. ఆగస్టు 8న జరిగిన సమావేశంలో ఆర్‌బీఐ మానిటరీ పాలసీ నేపథ్యంలో రెపో రేటును 6.50 శాతం వద్ద కొనసాగించింది. దానిలో ఎటువంటి మార్పు చేయలేదు. దీంతో బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) , కెనరా బ్యాంక్, యూకో బ్యాంక్లు ఎంసీఎల్ఆర్ ను పెంచుతున్నట్లు గత శుక్రవారం ప్రకటించాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా.. ఆగస్టు 12 నుంచి అమలులోకి వచ్చేటటువంటి నిర్దిష్ట అవధులపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ పెంచాలని బీఓబీ నిర్ణయించింది. ఈ పెరుగుదల తర్వాత ఎంసీఎల్ఆర్ రేటు ఆరునెలలకు 8.75 శాతం, ఒక సంవత్సరానికి 8.95 శాతం ఉంటుంది. కెనరా బ్యాంక్.. ఈ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ ను ఆగస్టు 12 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచాలని నిర్ణయించింది. ఈ పెరుగుదల తరువాత.. ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.80, ఒక సంవత్సరానికి 9 శాతం అవుతుంది. యూకో బ్యాంక్.. దీనిలో కొత్త రేట్లు ఆగస్టు 10 నుంచి అమలులోకి వచ్చాయి. నిర్దిష్ట కాలపరిమితిపై 5 బేసిస్ పాయింట్ల మేర ఎంసీఎల్ఆర్ ను పెంచాలని బ్యాంక్ నిర్ణయించింది. సవరించిన ఆరు నెలల, ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ వరుసగా 8.80 శాతం, 8.95 శాతంగా ఉంది. ఫ్లోటింగ్ రేట్ ఉన్న వారికి.. ఇప్పటికే రుణాలు కలిగి ఉన్న వారిపై ఈ చర్య కారణంగా ఈఎంఐ భారం పెరగనుంది. అయితే ఫిక్స్ డ్ వడ్డీ ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే ఫ్లోటింగ్ రేట్ ఆఫ్ ఇంటరెస్ట్ పై లోన్ తీసుకున్న వారిపై ఈ భారం పడనుంది. ఈ బ్యాంకులు ఇప్పటికే.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత నెలలోనే ఎంసీఎల్ఆర్ రేటును 5-10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీనిలో ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.85 శాతం వద్ద ఉన్నాయి. ఈ నెల ప్రారంభంలో, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా తన ఎంసీఎల్ఆర్ 5 బేసిస్ పాయింట్లు పెంచింది. ప్రస్తుతం ఆరు నెలల ఎంసీఎల్ఆర్ 8.75 శాతం, ఏడాదికి 8.90 శాతంగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఒక సంవత్సరం ఎంసీఎల్ఆర్ ని ఆగస్టు 1 నుంచి 5 బేసిస్ పాయింట్లు పెంచి 8.95 శాతానికి పెంచింది. ఇండియన్ బ్యాంక్ తన ఓవర్‌నైట్ తో పాటు ఒక నెల ఎంసీఎల్ఆర్ ని ఒక్కొక్కటి 5 బేసిస్ పాయింట్లు పెంచి వరుసగా 8.20 శాతం, 8.45 శాతానికి పెంచింది. ఇవి ఆగస్ట్ 3 నుంచి అమలులోకి వచ్చాయి.

# నెలకు రూ. 1లక్ష పెన్షన్ కావాలా? ఇలా చేస్తే.. సాధ్యమే..



మన దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెన్షన్ పథకాలలో నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) ఒకటి. దీనిలోని ఫీచర్లు, ప్రయోజనాలు అందరినీ ఆకర్షిస్తాయి. వాస్తవానికి ఇది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రారంభించిన పథకం. అయితే ఆ తర్వాత ఇది వేగంగా అప్ డేట్ అవుతూ విస్తరించింది. ఈ పథకాన్ని 2004లో ప్రవేశపెట్టారు. ఎస్పీఎస్ సాయిధ దళాల్లోని వారిని మినహాయించి, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తుంది. ఆ తర్వాత 2009 మేలో భారత పౌరులందరికీ అందుబాటులోకి వచ్చింది. ఈ పథకంలో 18ఏళ్లు నిండి 70 ఏళ్ల మధ్య ఉన్న వారు ఎవరైనా పెట్టుబడులు పెట్టొచ్చు. భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకునేందుకు ఇది విలువైన ఎంపికగా పనిచేస్తుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ) నియంత్రణలో ఈ ఎన్‌పీఎస్ పనిచేస్తుంది. ఇది మార్కెట్-లింక్డ్ డిఫైన్డ్ కాంట్రిబ్యూషన్ స్కీమ్. పదవీ విరమణ తర్వాత సాధారణ ఆదాయాన్ని అందించే కార్పస్ ను నిర్మిస్తుంది. ఇప్పుడు ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా రూ. లక్ష నెలవారీ పెన్షన్ పొందే అవకాశం కూడా ఉంది. అది సాధ్యమా అంటే.. అవుననే చెబుతున్నారు నిపుణులు. ఈ నేపథ్యంలో ఎన్‌పీఎస్ ద్వారా నెలకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే ఎంత పెట్టుబడి పెట్టాలి? ఎన్ని సంవత్సరాలు పెట్టాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. రూ. 1 లక్ష నెలవారీ పెన్షన్ రావాలంటే.. మీరు పదవీ విరమణ చేసిన తర్వాత మీ ఎన్‌పీఎస్ పెట్టుబడుల నుంచి నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందాలనుకుంటే కొన్ని అంశాలు ప్రాథమికంగా గుర్తుంచుకోవాలి. అవేంటంటే.. మీరు పెట్టుబడి ప్రారంభించే వయసు, ప్రతి ఏటా పెట్టుబడి పెంచుకుంటూ వెళ్లే ప్రణాళిక ఉండాలి. అప్పుడే మీకు అంది సాధ్యమవుతుంది. ఉదాహరణకు 35 ఏళ్ల వయస్సులో ఎన్‌పీఎస్ ప్రారంభించి, 60 ఏళ్ల వయసులో పదవీ విరమణ పొందుతారు అనుకుందాం.. ఆ సమయానికి మీకు రూ. లక్ష పెన్షన్ రావాలంటే.. మీ పెట్టుబడులు వార్షికంగా 10 శాతం పెంచుకుంటూ వెళ్లాల్సి ఉంటుంది. అప్పుడే మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారు. మీరు 6 శాతం వార్షిక రాబడితో యాన్యుటీని కొనుగోలు చేయడానికి మీ మొత్తం కార్పస్లో 60 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 17,000 కంట్రిబ్యూషన్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే సమయంలో మీరు యాన్యుటీ కోసం మీ కార్పస్లో 40 శాతాన్ని ఉపయోగిస్తే, మీరు నెలకు రూ. 34,000 విరాళంగా ఇవ్వాలి. ఈ రెండు రెండు సందర్భాల్లోనూ మీరు పదవీ విరమణ తర్వాత నెలవారీ రూ. 1 లక్ష పెన్షన్ పొందుతారు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ వల్ల ప్రయోజనాలు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్(ఎన్‌పీఎస్) అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ప్రధానమైనది పన్ను ప్రయోజనాలు. అలాగే పదవీ విరమణ కోసం క్రమపద్ధతిలో ఆదా చేసే సామర్థ్యం. క్రమశిక్షణతో కూడిన పొదుపులను ప్రోత్సహించడం ద్వారా, ఇది వ్యక్తులు ఆర్థికంగా సురక్షితమైన పదవీ విరమణ కోసం ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది.

## పదిన్నర నిమిషాల్లోనే 80శాతం చార్జింగ్.. టెస్లాను బీట్ చేసిన చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ..




విద్యుత్ శ్రేణి వాహనాల వల్ల వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య చార్జింగ్ సమయం. ఇదే చాలా మందిని వాటివైపు చూడకుండా చేస్తోంది. సాధారణ పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కార్లు ఎక్కడైనా నిమిషాల్లో రీఫ్యూలింగ్ చేసుకునే వెసులుబాటు ఉంటుంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలకు మాత్రం కొన్ని గంటల సమయం రీచార్జ్ కోసం తీసుకుంటాయి. దీనివల్ల వాటిని ఎక్కువ దూరాలకు వినియోగించలేని పరిస్థితి ఏర్పడుతోంది. దీనిపైనే ఫోకస్ పెట్టిన ప్రధాన ఎలక్ట్రిక్ వాహన తయారీ దారులు పలు వినూత్న ఆవిష్కరణలను పరిచయం చేస్తున్నాయి. వీటిల్లో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాతో పాటు చైనాకు చెందిన బీవైడీ కూడా ఉన్నాయి. ఇప్పుడు ఈ రెండింటినీ కూడా తలదన్నే రీతిలో ఓ కొత్త బ్యాటరీని ఆవిష్కరించింది చైనాకు చెందిన జీక్ర్ సంస్థ. తాము తీసుకొచ్చిన ఈ బ్యాటరీలు 10శాతం నుంచి 80శాతం చార్జింగ్ కావడానికి కేవలం పదిన్నర నిమిషాలే తీసుకుంటుందని వెల్లడించింది. ఇదే సమయంలో ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం టెస్లాకు చెందిన లేటెస్ట్ ఇన్వెన్షన్ మోడల్-3లో వినియోగించే బ్యాటరీ ఇదే చార్జింగ్ చేయడానికి 15 నిమిషాలు పడుతుందని వివరించింది. ఈ బ్యాటరీ రేంజ్ 282 కిలోమీటర్లు ఉంటుందని పేర్కొంది. మైనస్ 10 డిగ్రీల ఉష్ణోగ్రతలోనూ ఈ బ్యాటరీలు మంచి పనితీరును అందిస్తాయని వివరించింది. దీనిని బట్టి తమ బ్యాటరీని ఎలాన్ మస్క్ టెస్లా కన్నా మెరుగైనదిగా కంపెనీ క్లయిమ్ చేసుకుందది. వచ్చే వారం కొత్త కారు.. చైనాకు చెందిన జీక్ర్ నుంచి కొత్త సెడాన్ వచ్చే వారం లాంచ్ కానుంది. 2025 జీక్ర్ 007 పేరుతో అందుబాటులోకి రానుంది. ఈ సెడాన్ లోనే జీక్ర్ రూపొందించిన అడ్వాన్స్ డ్ బ్యాటరీని అమర్చినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సినో ఆటో ఇన్ సైట్స్ డైరెక్టర్ టూ లీ మాట్లాడుతూ విద్యుత్ శ్రేణి వాహనాల మార్కెట్లో ఇక టెస్లా చార్జింగ్ టెక్నాలజీ బీట్ చేస్తూ కొత్త సాంకేతికతను జీక్ర్ రూపొందించిందన్నారు. జీక్ర్ క్లయిమ్ చేస్తున్న విషయాలు అద్భుతమనే చెప్పాలి. ఇది తప్పనిసరిగా ప్రపంచంలోనే వేగవంతమైన చార్జింగ్ టెక్నాలజీల్లో ఒకటిగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. జీక్ర్ సంస్థ ప్రస్థానం.. చైనా కార్ల తయారీలో దిగ్గజంగా పేరున్న గీలీకి చెందిన సంస్థే ఈ జీక్ర్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ హోల్డింగ్ లిమిటెడ్, యూకేకు చెందిన లోటస్, స్వీడన్ కుచెందిన వోల్వో కూడా ఈ గ్రూపులోని సంస్థలే. దీనిని బట్టి జీక్ర్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ జీక్ర్ సంస్థకు చైనాలోనే 500 అల్ట్రా ఫాస్ట్ చార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఈ సంఖ్యను ఏడాది చివరి నాటికి రెట్టింపు చేసే లక్ష్యంతో జీక్ర్ పనిచేస్తోంది. 2026 నాటికి చైనా మొత్తంలో 10,000 చార్జింగ్ స్టేషన్లు అందుబబాటులో ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించింది.

# వ్యాపారం

## ఒక్క రూపాయి కట్టకుండానే రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్ ..



భారతదేశంలోని ప్రతి ఉద్యోగికి ఉద్యోగుల భవిష్య నిధి పథకం కింద నెలవారీ జీతం నుండి కొంత మొత్తం తీసివేయబడుతుంది. నెలవారీ తగ్గింపులు ఉద్యోగి పీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఈ డబ్బును ఉద్యోగులు తమ అవసరాలకు వినియోగించుకోవచ్చు. బహుశా ఉద్యోగి తన పని జీవితమంతా పీఎఫ్ ఖాతా నుండి డబ్బు తీసుకోకపోతే అతను పదవీ విరమణ తర్వాత కూడా పెన్షన్ పొందవచ్చు. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో అత్యంత ముఖ్యమైన పథకం ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్. ఎంత బీమా కవరేజీ అందించబడింది. ఈ ప్లాన్ ప్రత్యేకతలు ఏమిటి? పూర్తి వివరాలు తెలుసుకుందాం. ఈపీఎఫ్‌వో ఈడీఎల్ఐ బీమా పథకం ప్రత్యేకతలు: ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో సభ్యులకు రూ.7 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. దీని ప్రకారం, ఈ పథకం కింద సభ్యులు బీమాను పొందేందుకు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ప్రాథమిక వేతనం రూ.15,000 కంటే ఎక్కువ ఉన్న వారికి గరిష్టంగా రూ.6 లక్షల వరకు బీమా వర్తిస్తుంది. గత 12 నెలల ఈపీఎఫ్ సభ్యుల సగటు నెలసరి జీతం కంటే బీమా మొత్తం 35 రెట్లు ఎక్కువ. అంటే గరిష్టంగా రూ.7 లక్షల వరకు బీమా అందుతుంది. ఈ పథకంలో రూ.1,15,000గా ఉన్న బోనస్ మొత్తాన్ని గత ఏప్రిల్ నుంచి రూ.1,75,000కు పెంచడం గమనార్హం. బీమాను ఎలా క్లెయిమ్ చేయాలి? సభ్యుడు అకాల మరణం సంభవించినట్లయితే, అతని నామినీ లేదా చట్టపరమైన వారసుడు బీమా మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. దీని ప్రకారం, సభ్యుని నామినీ వయస్సు తప్పనిసరిగా 18 సంవత్సరాలు. బహుశా నామినీ వయస్సు 18 కంటే తక్కువ ఉంటే, అతని తల్లిదండ్రులు డబ్బును క్లెయిమ్ చేయవచ్చు. ఈ మొత్తాన్ని పొందడానికి డెత్ సర్టిఫికేట్, వారసత్వ ధృవీకరణ పత్రం వంటి పత్రాలు తప్పనిసరి.

## విజయ్ సేల్స్ ఫ్రీడమ్ సేల్‌లో కళ్లుచెదిరే ఆఫర్లు.. ఆ ఫోన్లపై భారీ డిస్కౌంట్లు



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చాలా కంపెనీలు ఫ్రీడమ్ సేల్స్ ద్వారా వినియోగదారులకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నాయి. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ-కామర్స్ సైట్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ముగియగా ప్రస్తుతం ఆఫ్‌లైన్ స్టోర్స్‌లో ఫ్రీడమ్ సేల్స్ ఊపందుకున్నాయి. తాజాగా ప్రముఖ కంపెనీ విజయ్ సేల్స్ తన మెగా ఫ్రీడమ్ సేల్‌ను ప్రారంభించింది, ఆడియో పెరిఫెరల్స్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లపై డిస్కౌంట్లను అందిస్తోంది. విజయ్ సేల్స్‌లో ఉన్న ప్రతి ఉత్పత్తిపై ప్రత్యేక తగ్గింపు అందిస్తామని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్స్ ప్రత్యేక ఆఫర్లను విజయ్ సేల్స్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో విజయ్ సేల్స్ ఫీడమ్ సేల్ గురించి వివరాలను తెలుసుకుందాం. సీఎంఎఫ్ ఫోన్ 1 లండన్ ఆధారిత ఫోన్ తయారీ సంస్థ నథింగ్ ఇటీవల సీఎంఎఫ్ ఫోన్ 1 పేరుతో కొత్త ఫోన్‌ను విడుదల చేసింది. మీడియా టెక్ డైమెన్సిటీ 2500 చిప్‌సెట్ ద్వారా పని చేసే ఈ ఫోన్‌పై ఫ్రీడమ్ సేల్ ప్రత్యేక తగ్గింపులను అందిస్తుంది. సీఎంఎఫ్ ఫోన్ 1 6.7-అంగుళాల 120 హెచ్‌జెడ్ ఎమోఎల్‌ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారంగా పనిచేసే ఈ ఫోన్ ప్రస్తుతం విజయ్ సేల్స్‌లో రూ. 15,999కి అందుబాటులో ఉంది. అయితే మీరు వన్ కార్డు ఈఎంఐ ద్వారా కొనుగోలు చేస్తే రూ. 1,000 తగ్గింపును పొందవచ్చు. అలాగే యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్ ఆర్‌బీ కార్డ్ హోల్డర్‌లకు 7.5 శాతం తగ్గింపును కూడా అందిస్తుంది. వన్ ప్లస్ 12 ఆర్ ఈ ఫోన్‌ను 2024 జనవరిలో వన్ ప్లస్ ప్రారంభించింది. స్నాప్ డ్రాగ్ జెన్ 2 చిప్‌సెట్ ఆధారంగా పని చేసే ఈ ఫోన్ 6.78-అంగుళాల ఫుల్ హెచ్‌డీ ఎమోఎల్‌ఈడీ స్క్రీన్‌తో పని చేస్తుంది. ఈ ఫోన్ 8 జీబీ ం 256 జీబీ వేరియంట్‌ను రూ. 41,999కి కొనుగోలు చేయవచ్చు. అయితే ఐసీఐసీ కార్డ్ హోల్డర్లు ఈఎంఐ లావాదేవీలపై రూ. 2,000 తగ్గింపును పొందవచ్చు. విజయ్ సేల్స్ కూడా వన్ ప్లస్ ఈఎంఐ, హెచ్‌ఎస్‌బీసీ క్రెడిట్ కార్డ్ ఈఎంఐ లావాదేవీలపై 5 శాతం మరియు 7.5 శాతం తగ్గింపును అందిస్తోంది. ఐఫోన్15 ఫ్లిప్ కార్ట్ మాదిరిగానే విజయ్ సేల్స్ కూడా ఐఫోన్ 15ని తగ్గింపు ధరకు అందిస్తోంది. ఐఫోన్ 15 బేస్ వేరియంట్ 128 జీబీ ర్యామ్‌తో వచ్చే 6.1-అంగుళాల ఓఎల్‌ఈడీ స్క్రీన్‌తో వస్తుంది. 48 ఎంపీ ప్రైమరీ కెమెరాతో వచ్చే ఈ ఫోన్‌ను ఐసీఐసీఐ బ్యాంక్, క్రెడిట్ కార్డ్‌తో కొనుగోలు చేస్తే రూ. 4,000 తగ్గింపు పొందవచ్చు. అలాగే హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌ఎస్‌బీసీ బ్యాంక్, ఆర్‌బీఎల్ కార్డ్ వినియోగదారులు ఈఎంఐ లావాదేవీలపై 7.5 శాతం తగ్గింపును పొందవచ్చు. అలాగే వన్ కార్డు, యస్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్, ఫెడరల్ కార్డ్ హోల్డర్‌లు 5 శాతం తగ్గింపును పొందవచ్చు.

# విశ్వజ



## చుండ్రు సమస్య వేధిస్తోందా? ఇలా ట్రై చేయండి!

### చుండ్రు వదలాలంటే... హెయిర్ కేర్

వేసవిలో చెమట ఎక్కువగా ఉండటం, వాతావరణ కాలుష్యం కారణంగా జుట్టు సమస్యలు వేధిస్తాయి. చెమట, ధూళికారణంగా జుట్టుకి తొందరగా మురికిపడుతుంది. అందువల్ల తరచు తలస్నానం చేయాలి. అలా తలస్నానం చేయకపోవడం వల్ల అంతకుముందు చుండ్రు లేనివారికి చుండ్రు వచ్చే అవకాశం ఉంది. ముందే చుండ్రు ఉన్నవారిని ఆ సమస్య మరింతగా వేధిస్తుంది. చుండ్రు సమస్యను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలున్నాయి. రెండు టీ స్పూన్‌ల నిమ్మరసాన్ని తీసుకుని ఒక టీస్పూన్ రసాన్ని తలకు (జుట్టు కుదుళ్లకు) పట్టించి పది నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. మరొక టీ స్పూన్‌ల రసంలో కప్పు నీటిని కలిపి తలస్నానం పూర్తయిన తర్వాత తల మీద (స్కాల్ప్‌కు పట్టేలా) పోసుకోవాలి. వారం పాటు తలకు ఆలివ్ ఆయిల్ రాస్తే చుండ్రు వదులుతుంది. రోజూ తలస్నానం చేసే వాళ్లు రాత్రి పడుకునే ముందు ఆలివ్ ఆయిల్ పెట్టి ఉదయం తలస్నానం చేయవచ్చు. లి రెండు టేబుల్ స్పూన్‌ల ల కొబ్బరి నూనెలో అంతే మోతాదు నిమ్మరసం కలిపి తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. మర్దన చేసిన తర్వాత ఇరవై నిమిషాలకు మామూలు షాంపూ లేదా కుంకుడుకాయ రసంతో తలస్నానం చేయాలి. టేబుల్ స్పూన్‌ల మెంతులను రాత్రి నానబెట్టి ఉదయం మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసి అందులో నిమ్మరసం (ఒక కాయ) కలిపి తలకు పట్టించాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి. తలకు మెంతుల పేస్ట్ పెట్టినప్పుడు కొద్దిగా తేమగా ఉండగానే తలస్నానం చేయాలి. పూర్తిగా ఎండి?యే వరకు ఉంచితే జుట్టుకు పట్టేసిన మెంతుల పేస్టును వదిలించడం కష్టం. కప్పు పుల్లటి పెరుగులో టీ స్పూన్‌ల నిమ్మరసం కలిపి తలకు పట్టించాలి. ఆరిన తర్వాత తలస్నానం చేయాలి. చుండ్రును వదిలించడంలో వేపాకు కూడా బాగా పని చేస్తుంది. వేపనూనె తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. వేప నూనె లేక?తే వేపాకు రసం పట్టించి మర్దన చేయవచ్చు.

## నెయ్యిని తీసుకుంటే బోలెడన్ని లాభాలు!



మనం తినాలనిపించినప్పుడో లేదా ఘుమఘుమలాడే వేడివేడి పప్పులో నెయ్యి వేసుకుంటే ఆ రుచే వేరు. ఏడాది పొడవునా కొందరూ నెయ్యి వేసుకుని తింటుంటారు. అయితే ఆరోగ్య నిపుణులు మాత్రం వేసవిలో కచ్చితంగా ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం మంచిదని చెబుతున్నారు. అసలు ఈ వేసవిలో దాహం దాహం అంటుంది వాతావరణం. అలాంటి ఈ టైంలో నెయ్యి వేసుకంటే అమ్మో దాహమే దాహంగా ఉంటుంది కదా మరీ ఇలా ఎలా చెబుతున్నారు? రీజన్ ఏంటీ తదితరల గురించి సవివరంగా చూద్దాం. శీతాకాలం లేదా వేసవికాలంలో నెయ్యిని తరుచుగా తీసుకుంటాం గానీ వేసవిలోనే దీన్ని ఎక్కువగా తీసకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే..? నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, సీలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి కణజాలాలకు పోషణనిస్తాయి. పైగా అవయవాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరం వేడిని తగ్గించడంలో నెయ్యికి మించిది మరోకటి లేదు. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం నెయ్యిని రోజువారి అల్పాహారంలో తీసుకోవడం మంచిది. ఈ ఆరోగ్యకరమై కొవ్వులు శరీరంలో పోషకాలను గ్రహించడానికి ముఖ్యమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. నెయ్యిలో మాయిశ్చరైజింగ్ గుణాలు శరీరాన్ని హైడ్రేటింగ్ ఉంచడంలో సహాయపడతాయి. నెయ్యి తీసుకోవడంలో శరీరం మృదువుగా ఉంలేలా లోపలి నుంచి పోషణ ఇస్తుంది. ముఖ్యంగా వేసవిలో శరీరం సులభంగా డీహైడ్రేట్ అయినప్పుడు నెయ్యి తీసుకోవడం వల్ల చర్మం తేమగా, మృదువుగా ఉంటుంది. మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మనల్ని వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. అంతేగాదు దీనిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్, స్వల్పకాలిక కొవ్వు ఆమ్లం, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, శరీరం జీర్ణక్రియను మెరుగుపరచడానికి, పోషకాలను గ్రహించడంలో సహాయపడటానికి నెయ్యి ఉత్తమమైన ఆహారాలలో ఒకటిగా చెప్పవచ్చు. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచడమే గాక మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుంది. ఎందుకంటే..? నెయ్యి మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని శాంతపరిచే ప్రభావాన్ని అందిస్తుంది. నెయ్యి రుచిలో తీపి, చల్లని స్వభావం కలిగి ఉంటుంది. ఇది హాట్‌గా ఉండే వేసవి కాలంతో శరీరాన్ని చల్లగా ఉంచడంలో నెయ్యి ది బెస్ట్ అని చెప్పొచ్చు.

# వైట్‌హౌస్‌కు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసిన భారత సంతతి ఇంజనీర్! ఎవరీమె..?




ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శరవేగంగా విస్తరిస్తోంది. అన్నిరంగాల్లో దీని హవానే నడుస్తుంది అన్నంతగా సరికొత్త టెక్నాలజీతో దూసుకుపోతుంది. అలాంటి టెక్నాలజీని అమెరికా శ్వేతసౌధానికి పరిచయం చేసింది మన భారత సంతి అమెరికన్ ఆరతి ప్రభాకర్. అక్కడ ఆమె కీలకమైన బాధ్యతలు చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా కూడా చరిత్ర సృష్టించింది. ఎవరీ ఆరతీ ప్రభాకర్? ఆమె నేపథ్యం ఏంటంటే..ఇంజనీర్ కమ్ సామాజిక కార్యకర్త అయిన ఆరతి ప్రభాకర్ భవిష్యత్తులో ఏఐ హవా గురించి వైట్‌హౌస్‌లో పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2022లో ఆరతిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్ హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ(ఓఎస్‌టీపీ) డైరెక్టర్ అండ్ సైన్స్ అడ్వైజర్‌గానూ నియమించారు. దీంతో ఆరతి ఈ అత్యున్నత పదవిలో పనిచేస్తున్న తొలి భారతతి సంతతి అమెరికన్‌గా చరిత్ర సృష్టించింది. ఆమె ఓఎస్‌టీపీ డైరెక్టర్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లకు సంబంధించిన విషయాలపై రాష్ట్రపతికి సలహా ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వైట్‌హైస్‌లో అందించే సేవలు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) నియంత్రణకు సంబంధించిన విధానాలను రూపొందించడంలో చురుకుగా పాల్గొంటారు. ఆమె అక్కడ ఏఐ అపార సామర్థ్యాన్ని గుర్తించడమే గాక దాని వల్ల ఎదురయ్యే నష్టాలను సమర్థవంతంగా నిర్వహించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెబుతుంది. ఆమె బైడెన్ పరిపాలనకు సంబంధించిన ఏఐ భద్రత, గోప్యత, వివక్షను పరిష్కరించడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుంటుంది. నిజానికి ఆమె ఓవెల్ ఆఫీస్‌లో ల్యాప్‌టాప్‌ని ఉపయోగించి ప్రెసిడెంట్ జో బైడెన్‌కి చాట్‌జిపిటి గురించి వివరించడంతోనే వెట్‌హౌస్‌లో దీని ప్రాముఖ్యత ఉందని గుర్తించారు బైడెన్. ఆ తర్వాత ఆరునెల్లలోనే అధ్యక్షుడు బైడెన్ ఏఐ భద్రత గోప్యత, ఆవిష్కరణలపై దృష్టి సారించేలా కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ ఉత్తర్వు ఏఐ కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐలో అమెరికన్ నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం తోపాటు వివక్ష నుంచి రక్షిస్తుంది. ఇక ఆరతి ఈ ఏఐ అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో అమెరికా అధ్యక్షుడికి సమగ్ర వ్యూహాలు, సలహాలు అందిస్తుంది. ఆమె నేపథ్యం.. ఢిల్లీలో పుట్టిన ఆరతి.. మూడేళ్ల ప్రాయంలో ఉండగానే ఆమె కుటుంబం అమెరికాకు వెళ్లింది. టెక్సాస్‌లోని లుబ్బాక్‌లో పెరిగారు. ఆమె ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. ఆ తర్వాత అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీంతో 1984లో కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ చేసిన తొలి మహిళగా ఆరతి చరిత్ర సృష్టించింది. ఆమె డాక్టరల్ అధ్యయనాల తదనంతరం వాషింగ్టన్ డీసీలో కాంగ్రెస్ ఫెలోషిప్‌ను పూర్తి చేసింది.

## ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళస్నానం చేస్తున్నారా.. అయితే మీరు డేంజర్‌లో పడ్డట్టే



తెలుగు రాష్ట్రాలలో ఎండలు మండుతున్నాయి. ఉగ్ర భానుడి దెబ్బకు జనాలు విలవిలలాడుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడి పోతున్నారు. చల్లదనం కోసం తెగ పరుగులు పెడుతున్నారు. కొందరైతే ఇళ్లలో ఏసీ రూముల నుంచి బయటకు కూడా రావడం లేదు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలలోనూ అనేక ప్రాంతాలలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, వడగాలులు వేస్తున్నాయి. దీంతో అనేక జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు వాతావరణ శాఖ అధికారులు. ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళ స్నానం చేస్తున్నారా? వైద్యులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో మండుతున్న ఎండలలో బయట తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లతో స్నానం చేస్తే హాయిగా ఉంటుందని భావించి, చన్నీళ్ల స్నానం చేసేవారికి ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు. ఇప్పటికే ఎండలో తిరిగి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్లు తాగకూడదు అన్న విషయాన్ని మనం తెలుసుకున్నాం. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కడప జిల్లాలో పుట్టి అదే కడపకు ద్రోహం చేసిన జగన్, బెంగళూరు నుంచి రావాలంటే ఎలా ? ఎండలో తిరిగొచ్చి వెంటనే చల్లని నీళ్ళు తాగినా, స్నానం చేసినా మంచిది కాదు విపరీతమైన ఎండలో తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లు తాగితే రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంటుందని, మన శరీరం పైన దుష్ప్రభావాన్ని చూపిస్తుందని, ఒక్కొక్కసారి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం కూడా ఉందని తెలుసుకున్నాం. ఇక ప్రస్తుతం మంచి ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే స్నానం చేయడం మంచిదేనా? అన్న విషయం గురించి తెలుసుకుంటున్నాం. బయట నుండి వచ్చిన వెంటనే కాసేపు ఆగాలి ఎందుకంటే విపరీతమైన ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చన్నీళ్ల స్నానం చేయడం గాని, చన్నీళ్లతో కాళ్లు కడుక్కోవడం కానీ ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు వైద్యులు. ఎప్పుడైనా ఎండలో బయట తిరిగి వచ్చిన తర్వాత శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. మళ్లీ శరీర ఉష్ణోగ్రతను గది ఉష్ణోగ్రత లోకి తీసుకు వచ్చిన తర్వాత మాత్రమే స్నానం చేయాలి. చన్నీళ్ళతో స్నానం చేస్తే డేంజర్ బాగా మండుటెండల్లో తిరిగివచ్చి, వచ్చి రావడంతోనే చల్లటి నీళ్లతో స్నానం చేస్తే ఒక్కోసారి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మండుటెండల్లో తిరిగి వచ్చిన తర్వాత చన్నీళ్ళతో స్నానం చేయడం బ్రెయిన్ స్ట్రోక్ కు కూడా కారణం కావచ్చని చెబుతున్నారు. అంతేకాదు బయట తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్ళతో కాళ్ళు కూడా కడుక్కోకూడదు. ఈ విషయాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని తదనుగుణంగా వడదెబ్బ తగలకుండా, ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

## ఆ వ్యాధులకు దివ్యౌషధం మామిడికాయ



మామిడి పండు అంటే పండ్లలో రారాజు. దాన్ని ఇష్టపడనివారంటూ ఎవరూ ఉండరు. కేవలం వేసవికాలంలోనే లభ్యమవుతుంది. దీని రుచికి సాటివచ్చే పండే ఉండదు. పచ్చి మామిడికాయలో అనేక ఔషధ గుణాలున్నాయి. ఆరోగ్యానికి పచ్చి మామిడి ఎంతో మేలు చేస్తుంది. విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, ఫైబర్, పొటాషియం, కాపర్, సోడియం వంటి పోషకాలుంటాయి. అనేకరకాల వ్యాధులను ఇది దూరం చేస్తుంది. పచ్చి మామిడిలో ఉండే విటమిన్ సి వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కడుపునకు కూడా చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపులో ఎసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. కంటికి ఎంతో మేలు చేస్తుంది. ఎముకలు దృఢంగా అవుతాయి. కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. పచ్చిమామిడిని ప్రతిరోజు తీసుకుంటుంటే ఎముకలకు సంబంధించిన సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. పచ్చి మామిడి పన్నాను వినియోగిస్తే వడదెబ్బ తగలదు. దీన్ని పచ్చడిగా చేసుకొని తినొచ్చు. క్రమం తప్పకుండా తీసుకుంటే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. డీహైడ్రేట్ అవకుండా చేస్తుంది. పచ్చి మామిడికాయ పన్నా, చట్నీ, జామ, ఊరగాయ, యాలకులపొడి, జామ, మామిడి పప్పు, కూరగాయ చేసి కూడా తినొచ్చు. అధికంగా తీసుకోవడం వల్ల అపానవాయువు లేదా కడుపు తిమ్మిరి ఏర్పడుతుంది. దీన్ని గుర్తుంచుకొని మితంగా తీసుకోవాలి.

# అవగాహనే ప్రథమ చికిత్స!



ఈ ఫొటోను చూడండి. ఇందులో ఉన్నది షుగర్ పేషెంట్లు. ఒకరితో ఒకరు షుగర్ వ్యాధి గురించి మాట్లాడుకుంటూ అవగాహన కల్పించు కుంటు న్నారు. 'చికిత్స కంటే అవగాహన ముఖ్యం' అంటారు ప్రియా దేశాయ్. బెంగళూరులో ఆమె పేదవారి కోసం ఉచిత క్లినిక్‌లు నడుపుతున్నారు. డయాబెటిస్, బి.పి ఉన్న వారికి సదస్సులు నిర్వహిస్తూ ఉచిత మందులు అందేలా చూస్తున్నారు. ప్రతి ఉదయం ఈ క్లినిక్‌ల ముందు క్యూ కట్టే పేషెంట్లను చూస్తే ప్రియా సేవ తెలుస్తుంది. బెంగళూరులోని శాంతి నగర్‌లో ఉన్న 'అనాహత్' క్లినిక్‌కు వెళితే ఒక బోర్డు మీద ఐదారు రకాల భోజనం ప్లేట్ల ఫొటోలు ఉంటాయి. వాటిలో రొట్టె, కూర, అన్నం, ఇతర కూరలు ఉంటాయి. ప్రతి ప్లేట్ కింద స్టార్లు ఇచ్చి ఉంటారు. ఐదు స్టార్లు ఇచ్చిన భోజనం ప్లేట్‌ను ఆహారంగా తీసుకోవాలని బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లకు సులభంగా అర్థమయ్యేలా చెప్త్రారు. మీ ప్లేట్‌లో ఏముంది అనేదే మీ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుందని ఈ క్లినిక్‌లో వారానికి రెండుసార్లు జరిగే అవగాహన సదస్సుల్లో తెలియచేస్తారు. ఇలాంటి అవగాహన దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీల తీవ్రతను తగ్గిస్తాయని అంటారు ప్రియా దేశాయ్. ఆమె ఈ క్లినిక్ నిర్వాహకురాలు. 10 వేల మందికి ఒక క్లినిక్.. బెంగళూరు జనాభా కోటీ ముప్పై లక్షలకి పైనే. కాని ఇక్కడ మొత్తం 147 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రే ఉన్నాయి. అంటే దాదాపు 80 వేల మందికి ఒక క్లినిక్. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా 30 వేల మందికి ఒక క్లినిక్ ఉండాలి. ఆదర్శవంతమైన పాలనా నిర్వహణ అంటే 10 వేల మందికి ఒక క్లినిక్. ఇలాంటి స్థితిలో పేదలకు ఎలా మంచి వైద్యం అందుతుంది అని అడుగుతారు ప్రియా దేశాయ్. జర్నలిజం అభ్యసించిన ప్రియ తన తల్లి రాణీదేశాయ్ స్ఫూర్తితో వైద్య సేవారంగంలోకి వచ్చారు. అనేక స్వచ్ఛంద సంస్థల్లో పని చేసిన రాణీ దేశాయ్ తన కుమార్తెతో కలిసి 'అనాహత్ క్లినిక్'కు అంకురార్పణ చేశారు. బెంగళూరులో ఉన్న పేదలకు వైద్యం అందించాలనేది అనాహత్ సంకల్పం. నేరుగా క్లినిక్‌కు వచ్చేవారికి వైద్యం అందిస్తూనే హెల్త్ క్యాంప్స్ ద్వారా స్లమ్స్‌లో వైద్య చికిత్స అందించడం అనాహత్ లక్ష్యం. ఇప్పటికి 3 లక్షల మందికి హెల్త్ క్యాంప్స్ ద్వారా వైద్యం అందించారు ప్రియ తన తల్లి రాణీదేశాయ్ చేయూతతో. బీపీ, షుగర్ బాధితులు.. 'నగరాల్లో పని చేసే దిగువ ఆదాయ వర్గాల వారు సమయానికి భోజనం చేయరు. ఆహార అలవాట్లు, నిద్రలో క్రమశిక్షణ ఉండదు. శరీరాన్ని పట్టించుకోరు. దానివల్ల బీపీ బారిన పడుతున్నారు. షుగర్ వచ్చిన వారికి షుగర్ వచ్చిన సంగతి కూడా తెలియడం లేదు. మా క్లినిక్‌కు రోజుకు వంద మంది వస్తారు. ఎక్కువ మందికి ఇవే సమస్యలు. మా కౌన్సిలింగ్స్ వల్ల ఎక్కడ ఏ పనిలో ఉన్నా రాత్రి ఎనిమిదికి భోజనం చేయడం నేర్చుకున్నారు చాలామంది' అంటారు ప్రియా దేశాయ్. మిత్రుల దాతల సహాయంతో ఈ క్లినిక్‌ను నడుపుతున్న ప్రియ తగిన సహాయం దొరికితే సేవను విస్తరించవచ్చు అని తపన పడుతుంటారు. 70 రకాల పరీక్షలు.. అనాహత్ క్లినిక్‌లో 70 రకాల టెస్ట్‌లు ఉచితంగా చేస్తారు. 100 రకాల మందులు ఉచితంగా ఇస్తారు. వైద్యుల పరీక్ష ఉంటుంది. వీరే కాకుండా ఫిజియోథెరపిస్ట్‌లూ సేవలు అందిస్తారు. 'ఆనంద' అనే కార్యక్రమం ద్వారా సైకియాట్రీ కౌన్సెలింగ్ కూడా ఉంటుంది. 'అన్నింటికంటే ముఖ్యం మేము పేషెంట్స్‌ను ఒక కమ్యూనిటీగా మారుస్తాం. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని ఒక గ్రూప్‌గా చేసి వారే ఒకరితో మరొకరు మాట్లాడుకుని తామంతా ఈ వ్యాధులను ఎదిరించవచ్చు అనే ధైర్యం పొందేలా చేస్తాం' అన్నారు ప్రియ. చికిత్స అందించడం ఎంత ముఖ్యమో వ్యాధి పట్ల అవగాహన, నివారణ అంతే ముఖ్యమని భావిస్తారు ఈ క్లినిక్‌లో. అందుకే బెంగళూరు పేదలు అనాహత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రియను, ఆమె తల్లి రాణి దేశాయ్‌ను అభిమానిస్తున్నారు. 'స్లమ్స్‌లో ఉన్నవారు క్లినిక్స్‌కు రారు. స్లమ్స్‌లో హెల్త్ క్యాంప్స్ విస్తృతంగా... క్రమబద్ధంగా జరగాలి. అప్పుడే దీర్ఘకాలిక వ్యాధులు బయటపడి చికిత్స మొదలవుతుంది. లేకుంటే అనవసర మరణాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే అందరూ ఈ విషయమై ముందుకు రావాలి' అని కోరుతున్నారు ప్రియ.

# తేనె దివ్యౌషధమే..!

## ఇలా వాడితే విషంతో సమానమట..? తస్మాత్ జాగ్రత్త..



తేనె వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలుసు.. కానీ, దాని ప్రతికూల అంశాల గురించి చాలా మందికి తెలియదు.తేనెలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి ఆరోగ్యానికి అవసరమైన అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది.అందువల్ల శరీరంలోని అనేక రకాల వ్యాధులను నయం చేయడంలో తేనె ఎంతో మేలు చేస్తుంది. అందుకే తేనెను అమృతంలా భావిస్తారు.ఆయుర్వేదం అనేక విధాలుగా తేనెను ఉపయోగిస్తారు.తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇది ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లను శరీరం నుండి దూరంగా ఉంచుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది తేనెపై ఆధారపడుతుంటారు.చక్కెర తినడం వల్ల బరువు పెరుగుతారు. అందుకే తీపి కోసం చాలా రకాలుగా తేనెను వినియోగిస్తుంటారు.అయితే తేనె ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని ఎంత మందికి తెలుసు.?నమ్మడం కష్టమే కానీ, ఇది నిజమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.. 1. తేనెలో చక్కెర, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నందున మీ రోజువారీ ఆహారంలో ఎక్కువ తేనెను తీసుకోవడం వల్ల మీ బరువు వేగంగా పెరుగుతుంది. దానివల్ల శరీరంలో క్యాలరీలు వేగంగా పెరుగుతాయి.కాబట్టి మోతాదుకు మించి తేనెను తీసుకోవడం వల్ల బరువు పెరిగే చాన్స్ ఉందని అధ్యయనాలు తేల్చాయి. 2. తేనె ప్రభావం వేడిని కలిగిస్తుంది..కాబట్టి మీరు మీ ఆహారం, పానీయాలలో చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగిస్తే, అది మీ జీర్ణక్రియను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి.ఇది మీ జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. కడుపు నొప్పిని కలిగిస్తుంది.తేనెను అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో మంట సమస్య కూడా పెరిగే చాన్స్ ఉందట. మెల్లమెల్లగా జీర్ణ సమస్యలు కూడా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. 3. తేనె ఎక్కువగా తినడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.దీంతో మధుమేహం బారిన పడే అవకాశం కూడా ఉంది. కాబట్టి అన్ని ఆహార పానీయాలలో తేనెను ఉపయోగించవద్దు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు తేనె చాలా హానికరం.తేనె అధికంగా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరుగుతుంది. ఇది ఇన్సులిన్‌ను కూడా తగ్గించదు.రక్తంలో చక్కెర సమస్యలు ఉన్నవారు తేనెను తీసుకోకపోవడమే ఉత్తమం. 4. తేనె ఎక్కువగా తీసుకోవడం వల్ల మీలో హైపర్ టెన్షన్ సమస్య వస్తుంది.ఇది మీకు అలెర్జీ సమస్యలను కూడా కలిగిస్తుంది. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి.కానీ దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు కావచ్చు. 5. తేనె మీ దంతాలకు కూడా హానికరం. తేనె తాగేప్పుడు అది మన దంతాలలో అంటుకుంటుంది.దీనివల్ల ఆ ప్రాంతంలో పళ్ల చుట్టూ బ్యాక్టీరియా ఏర్పడుతుంది. ఈ బ్యాక్టీరియా దంతాలు, చిగుళ్ళకు హాని చేస్తుంది. క్రమంగా దంతాలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. అలాగే, ఎక్కువ వేడి నీటిలో తేనె ఎప్పుడు తాగకూడదు. గోరువెచ్చని నీటిలో కలుపుకోవాలే గానీ అలా అస్సలు తాగొద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు



### బ్లడ్ క్యాన్సర్ కేసులు ఎందుకు పెరుగుతున్నాయి..


## ఈ వ్యాధికి చికిత్స ఏమిటి?



గత దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ చాలా ముఖ్యం. ఎందుకంటే క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి శరీరంలోని ఏ భాగానైనా రావచ్చు. రక్తంలో క్యాన్సర్ వస్తే దానిని బ్లడ్ క్యాన్సర్ అంటారు. పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో బ్లడ్ క్యాన్సర్ కేసులు వస్తుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. గత దశాబ్దంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు 20 శాతం పెరిగాయి. బ్లడ్ క్యాన్సర్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో రక్తంలో కణాలు వేగంగా పెరగడం, వయసు పెరగడం, ఈబీవీ వైరస్, బెంజీన్‌కు గురికావడం ప్రధానమైనవి. బ్లడ్ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా, మైలోప్రొలిఫెరేటివ్ నియోప్లాజమ్ వివిధ రకాల రక్త క్యాన్సర్. రక్త క్యాన్సర్ లక్షణాలు పదేపదే జ్వరం రావడం చల్లని అనుభూతి స్థిరమైన అలసట బలహీనతజి రాత్రి చెమటలు కడుపు నొప్పి తలనొప్పిజి శ్వాసకోస ఇబ్బంది లుకేమియా చికిత్స మారింగో ఆసియా హాస్పిటల్‌లోని హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో డాక్టర్ మీట్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. దాని చికిత్స కోసం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ కూడా చేస్తారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 2,500 నుండి 3,000 బీఎంటీలు చేస్తున్నారు. వీటి సంఖ్య పెరిగింది. కానీ నేటికీ భారతదేశంలో కేవలం 10% జనాభాకు మాత్రమే రక్త సంబంధిత వ్యాధుల లక్షణాలు, చికిత్స గురించి తెలుసు. రక్త రుగ్మతలు క్యాన్సర్ ప్రాణాంతక రూపాలలో ఒకటి. ఇది జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ ద్వారా ఈ వ్యాధులను శాశ్వతంగా నయం చేయవచ్చని ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. బీఎంటీ ఎలా జరుగుతుంది? బీఎంటీతో అనేక రకాల సమస్యలు నయమవుతాయి. ఇది రక్త క్యాన్సర్, తలసేమియా, కొన్ని స్వయం ప్రతిరక్షక రుగ్మతలను కూడా నయం చేస్తుంది. ఇది కాకుండా బీఎంటీ మెదడు కణితులకు కూడా ఉపయోగించబడుతుంది. బీఎంటీ అవసరమయ్యే రోగులలో 6 నెలల వయస్సు నుండి ప్రతి నెలా రక్తమార్పిడి చేయించుకునే వారు ఉంటారు. ఇది కాకుండా, రక్తహీనత రోగులు, అలసట, నిరంతర జ్వరం లేదా శరీరంపై రక్తస్రావం మచ్చలతో బాధపడుతున్న వ్యక్తులు కూడా బీఎంటీతో చికిత్స పొందవచ్చు.

## శరీరంలోని ఈ ప్రాంతాల్లో వాపు కనిపిస్తే కిడ్నీలు చెడిపోతున్నట్లేనట..! బీకేర్‌ఫుల్..

కిడ్నీల ఆరోగ్యంలో కాస్త తేడా వచ్చినా మొత్తం శరీరం పరిస్థితి మరింత దిగజారుతుంది. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలోని అన్ని ప్రధాన అవయవాలు ప్రభావితమవుతాయి. అటువంటి పరిస్థితిలో, మూత్రపిండాలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల కిడ్నీలు దెబ్బతింటున్నాయి. అయితే, మూత్రపిండాలు దెబ్బతినడం ప్రారంభించినప్పుడు, శరీరం అనేక రకాల సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. వాపు కూడా కిడ్నీ దెబ్బతినడానికి ఒక లక్షణం కావచ్చు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా, శరీరంలోని అనేక భాగాలలో వాపు ఏర్పడుతుంది. దీన్ని సరైన సమయంలో అర్థం చేసుకుంటే పెను ప్రమాదాన్ని నివారించవచ్చు. కిడ్నీ దెబ్బతినడం వల్ల శరీరంలో ఏయే భాగాలు (వాపు) ఉబ్బిపోతాయో తెలుసుకోండి.. ఈ ప్రాంతాల్లో వాపును విస్మరించకండి.. పాదాలలో వాపు: పాదాలు లేదా చీలమండలలో వాపు ఉంటే, అది కిడ్నీ దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు సరిగ్గా పని చేయనప్పుడు, కాళ్ళలో ద్రవం (నీరు) చేరడం ప్రారంభమవుతుంది. దాని కారణంగా అవి వాపు ప్రారంభమవుతుంది. కారణం లేకుండా పాదాల్లో వాపు వస్తే వెంటనే అప్రమత్తమై వైద్యుడిని సంప్రదించాలి. ముఖం మీద వాపు: మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల ముఖంలో కూడా వాపు ప్రారంభమవుతుంది. ఈ లక్షణాన్ని కూడా అస్సలూ విస్మరించకూడదు. అయితే, ముఖం మీద వాపుకు అనేక కారణాలు ఉండవచ్చు. అందువల్ల, నిజమైన కారణాన్ని తెలుసుకోవడానికి మీరు సరైన సమయంలో వైద్యుడిని సందర్శించాలి. చేతుల్లో వాపు: చేతుల్లో వాపు, వేళ్లలో నొప్పి తరచుగా ఉంటే.. జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే ఇవి కూడా మూత్రపిండాల వైఫల్యానికి సంకేతాలు కావచ్చు. వేళ్లలో వాపు ఉంటే, వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి సరైన చికిత్స తీసుకోవాలి. కడుపులో వాపు: కిడ్నీలు సక్రమంగా పనిచేయక వాటిల్లో లోపం ఏర్పడినప్పుడు కడుపులో వాపు కూడా రావచ్చు. మీరు చాలా కాలంగా కడుపులో ఒక వైపు వాపు, నొప్పిని అనుభవిస్తున్నట్లయితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోవాలి.. కళ్ళ మీద వాపు: కళ్లలో వాపు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. కానీ తరచూ కళ్ల చుట్టూ వాపు ఉంటే దానిని విస్మరించకూడదు. ఎందుకంటే కిడ్నీ ఫెయిల్యూర్ వల్ల కళ్ల కింద వాపు సమస్య రావచ్చు. దీనిని పెరియోర్బిటల్ ఎడెమా అని కూడా అంటారు. అటువంటి లక్షణాలు కనిపిస్తే, వైద్యుడిని సంప్రదించాలి.



## ఊరగాయ నూనెను ఎప్పుడైనా ఇలా ట్రై చేశారా..

### ప్రయోజనాలు చూస్తే షాక్ అవుతారు..



వేసవి కాలం వచ్చిందంటే చాలు మన ఇండల్లో పెద్దవారు ఎప్పుడేప్పుడు ఊరగాయ పెట్టాలా అని తెగ తొందరపడుతుంటారు. అటువంటి ఊరగాయ పెట్టడానికి కావలసిన పదార్థాలు సేకరించుకొని ప్రత్యేకంగా ఒక రోజు మొత్తం దానికే కేటాయిస్తుంటారు. సరే ఊరాగయ తయ్యారు చేయడం పుర్తి అయింది అనుకుందాం. ఒక్కోసారి ఈ ఊరగాయలో నూనె ఎక్కువ అవుతూ ఉండటంతో కొంతమంది తిరిగి వాడిన నూనెను ఉపయోగించడం ఇష్టంలేకనో, తెలియకనో వ్యర్థపదార్థం అనుకోని దానిని పడేస్తుంటారు. అలా పడేసే నూనెవల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే షాక్ అవుతారు. సన్ బర్న్.. ఎక్కువగా బయట ఎండలో తిరిగేవారు, సన్ లైట్?లో పనిచేసేవారు ఎంత సన్?స్క్రీన్ లోషన్స్ వాడినా కూడా సన్ బర్న్ సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఒక కాటన్ బాల్ తీసుకుని అందులో ఈ ఊరగాయ నూనెను అద్ది సన్ బర్న్ అయిన చోట లేపనంగా పూస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇలా తరచూ చేయడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. కీళ్ల నొప్పులు.. చాలా మంది వ్యాయమం చేసివచ్చిన తరువాత ఒక గ్లాసులో వెనిగర్?, తెనె, ఊరగాయ నూనె కలిపి సేవించడం వల్ల కండరాలలో నొప్పి, జాయింట్ పెయిన్స్, తిమ్మిరి సమస్యలకు ఇట్టే చెక్ పెట్టవచ్చు. గుండెల్లో మంట.. రోజు రాత్రి భోజనానికి ముందు ఒక స్పూన్ ఈ ఊరగాయ నూనెను తీసుకోవడం వల్ల గుండెల్లో మంటను, యాసిడ్ రిఫ్లెక్ట్?ను నిరోధించవచ్చు. బరువు తగ్గడం.. ఒక గ్లాస్‌లో ఊరగాయ నూనెతొ వెనిగర్?ను కలిపి మార్నింగ్ డ్రింక్?లా తీసుకోవడం ద్వారా జీర్ణ వ్యవస్థ బాగా పని చేసి బరువు తగ్గడంలో దోహదపడుతుంది. గొంతు నొప్పి.. మీరు గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలను అనుభవిస్తున్నప్పుడు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనెను తీసుకోవాడం ద్వారా రసంలోని ఆమ్లాలు కాఫ్ సిరప్?లాగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు.. డయాబెటిస్ ఉన్నవారు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె రాత్రి భోజనానికి ముందు తీసుకోవాడం ద్వారా మీ బ్లడ్ షుగర్ సరైన స్థాయిలో నియంత్రింపజేయవచ్చు. హ్యాంగోవర్.. మద్యం తగిన తరువాత హ్యాంగోవర్ నుంచి విముక్తి కోసం ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె సేవించాలి. ఇలా చేయడం వల్ల ఆ జ్యూస్‌లో ఉండే సోడియం పొటాషియం ఖనిజాలు చురుగ్గా పనిచేసి డీహైడ్రేట్ కు గురికాకుండా సహాయపడుతుంది.

## డార్క్ చాక్లెట్‌తో మీకు తెలియని ప్రయోజనాలు ఎన్నో..!



డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తగినంత మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో?బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. డార్క్ చాక్లెట్?లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చు.

### తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే..?

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!



కొంతమందికి శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు తలనొప్పిని ఎదుర్కొంటారు. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి. తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డీహైడ్రేషన్. మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి, తలనొప్పిని నివారించడానికి రోజంతా తగినంత నీరు తాగాలని గుర్తించుకోండి. నుదిటికి లేదా మెడ వెనుక భాగంలో కూల్ కంప్రెస్‌ని అప్లై చేయడం వల్ల తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. చల్లని అనుభూతి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అసౌకర్యాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది నుదుటికి రక్త ప్రసరణను పెంచుతుంది. ఇది తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో ఆహారం మార్చుకోండి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది గొప్ప మార్గం. ప్రకాశవంతమైన లైట్లు, వేడి తలనొప్పిని పెంచుతుంది. కాబట్టి, విశ్రాంతి తీసుకోవడానికి నిశ్శబ్దమైన, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి. లైట్లు డిమ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. లావెండర్ ఆయిల్ తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, టిష్యూ పేపర్‌పై కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ పోసి, దాని సువాసనను పీల్చుకోండి. పిప్పరమింట్ ఆయిల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడే కూలింగ్ గుణాలను కలిగి ఉంటుంది. సున్నితంగా, మీ నుదిటిపై కొన్ని చుక్కల పిప్పరమెంటు నూనెను మసాజ్ చేయడం వల్ల రిఫ్రెష్ అనుభూతిని అందిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. అల్లం తలనొప్పి నుండి ఉపశమనం కలిగించే ఏకైక మసాలా. దీని కోసం, అల్లం రసం, నిమ్మరసం సమంగా కలుపుకుని తాగటం వల్ల కూడా వేడి కారణంగా తలెత్తిన తలనొప్పి తగ్గిపోతుంది. హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా తలనొప్పిని నివారించవచ్చు.



# రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..

దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.



# రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో దూసుకెళ్తున్న ప్రీతి ముకుందన్

టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

# ఆర్‌సీ16ని నెక్ట్‌లెవల్‌కు తీసుకెళ్తున్న బుచ్చిబాబు

అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమించాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్ట్స్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.







# ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నా

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన మనసులోని కోరికను బయటపెట్టేసింది సహజనటి సాయిపల్లవి. ఆమెకు జాతీయ అవార్డు అందుకోవాలని ఎంతో ఆశగా ఉందట. దానికి బలమైన కారణం కూడా ఉందట. ఆ విషయం గురించి ఆమె మాట్లాడుతూ 'పెళ్లప్పుడు కట్టుకోమని మా మామ్మ నాకు ఓ చీర ఇచ్చింది. అప్పుడు నాకు 21ఏళ్లు. అప్పటికింకా నేను సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వలేదు. అసలు ఆ ఆలోచనే లేదు. పెళ్లి చేసుకునేటప్పుడు కట్టుకుందామని ఆ చీర దాచుకున్నాను. కొనేళ్లకు అనుకోకుండా 'ప్రేమమ్'తో నటిని అయ్యాను. 'ఫిదా'తో మంచి పేరొచ్చింది. ఏదో ఒక రోజు తప్పకుండా ఒక ప్రతిష్టాత్మక అవార్డు కూడా అందుకుంటాననే నమ్మకం వచ్చింది. అందుకే.. జాతీయ అవార్డు అనేది నిజంగా నాకొస్తే.. అప్పుడు మా మామ్మ ఇచ్చిన చీర కట్టుకొని ఆ అవార్డు అందుకోవాలి అని నిశ్చయించుకున్నా. నిజంగా అవార్డు వచ్చినా, రాకపోయినా.. ఆ చీర ధరించే వరకూ ఆ ఒత్తిడి మాత్రం నన్ను వదలదు.' అంటూ చెప్పుకొచ్చింది సాయిపల్లవి. నిజానిక్కూడా ఈ దఫా సాయిపల్లవికి నేషనల్ అవార్డు పక్కా అని పలువురి అభిప్రాయం. 'అమరన్'లోని ఆమె నటనకు తప్పకుండా అవార్డు వస్తుందని చాలామంది నమ్ముతున్నారు. అదే జరిగితే సాయిపల్లవి ఒత్తిడీ తీరుతుంది. అభిమానుల ఆకాంక్షా నెరవేరుతుంది.

# ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు : శ్వేతబసు

మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డి' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా విజయం తర్వాత 'రైడ్', 'కాస్కో', 'కళవర్ కింగ్', 'ప్రియుడు', 'జీనియస్' వంటి చిత్రాల్లో యాక్ట్ చేశారు. 2018లో విడుదలైన 'విజేత' తర్వాత ఆమె తెలుగు సినిమాల్లో యాక్ట్ చేయలేదు. ప్రస్తుతం వెబ్‌సిరీస్‌లు, సీరియళ్లు చేస్తూ బిజీగా ఉంది. అప్పుడప్పుడు దర్శకత్వ శాఖలోనూ పని చేస్తుంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com